ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



# అన్నమయ్య

జిల్లా వార్తలు

5

శనివారం 5 ఏప్రిల్ 2025



## కీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ధి


● కేసు నమోదు చేసిన పోలీసులు 7




# నేటి నుంచి కోదండరాముడి బ్రహ్మోత్సవాలు

● 11న కల్యాణోత్సవం
● 12న రథోత్సవం
14న చక్రస్నానం





విద్యుత్ దీపకాంతుల్లో ఒంటిమిట్ట కోదండరామాలయం



రాజంపేట/ఒంటిమిట్ట, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఆంధ్ర భద్రాద్రి ఒంటిమిట్ట కోదండరామయ్య బ్రహ్మోత్సవాలు ఈ నెల 5 నుంచి 15వ తేది వరకు వైభవంగా జరగనున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానం ప్రకటించింది. ఇందులో భాగంగా 5వ తేది సాయంత్రం 6 గంటల నుంచి 8 గంటల వరకు అంకురార్పణ కార్యక్రమాన్ని వేదపండితులు నిర్వహించనున్నారు. 6న ఆదివారం ఉదయం 9.30 గంటలకు ధ్వజారోహణ కార్యక్రమం, అదేరోజు 11 గంటలకు పోతన జయంతి సందర్భంగా కవి సమ్మేళనం, సాయంత్రం 7 గంటలకు శేషవాహనంపై కోదండరాముడు దర్శనమివ్వనున్నారు. 7న సోమవారం ఉదయం వేణుగాన అలంకారం, సాయంత్రం హంసవాహన కార్యక్రమం, 8న మంగళవారం ఉదయం వటపత్రసాయి అలంకారం, సాయంత్రం సింహ వాహనంపై కోదండరాముడు ఊరేగనున్నారు. ఇక 9న బుధవారం ఉదయం నవనీత కృష్ణాలంకారం, సాయంత్రం హనుమంత వాహనంపై స్వామివారు దర్శనమివ్వనున్నారు. 10న గురువారం ఉదయం మోహిని అలంకారం, సాయంత్రం గరుడసేవ, 11న శుక్రవారం ఉదయం శివధనుర్బాలంకారం, మధ్యాహ్నం 3.15 నుంచి 5 గంటల వరకు ఎదుర్కోలు ఉత్సవం, అదేరోజు రాత్రి గజవాహనం జరగనుంది. బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన సీతారామ కల్యాణోత్సవం 11న సాయంత్రం 6.30 గంటల నుంచి 8.30 గంటల వరకు నిర్వహించనున్నారు. 12వ తేది శనివారం సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి రథోత్సవం కార్యక్రమం, 13న ఆదివారం ఉదయం కాళీయమర్దని అలంకారం, రాత్రికి అశ్వవాహనం సేవ, 14న ఉదయం చక్రస్నానం, సాయంత్రం ధ్వజావరోహణం కార్యక్రమం జరగనుంది. 15న సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు పుష్పయాగం కార్యక్రమంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయని టీటీడీ అధికారులు తెలిపారు.

### బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

రెండో అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ఒంటిమిట్ట మాడ వీధుల్లో భారీ విద్యుత్ కటౌట్లను, ఆలయం వెలుపల భక్తుల కోసం చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టీటీడీ అధికారులు ఏర్పాట్లు చేశారు.

## రైతు కుటుంబానికి న్యాయం చేస్తాం

● సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్



ఆత్మహత్య చేసుకున్న రైతు వెంకటాద్రి కుటుంబీకులను విచారిస్తున్న సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్

మదనపల్లెటౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): వాల్మీకిపురం మండలం తాటిగుంటపల్లెకు చెందిన రైతు వెంకటాద్రి ఆత్మహత్య ఘటనపై శుక్రవారం సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ స్థానిక సబ్‌కలెక్టరేట్‌లో విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా మృతుడి కుమారుడు యువరాజు, కుమార్తెతో ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ తమ తండ్రి అనుభవంలో ఉన్న భూమిని ఇతరులు ఆక్రమించుకున్నారని, ఈ విషయం తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లినా న్యాయం జరగలేదన్న ఆవేదనతో తమ తండ్రి ఆత్మహత్య చేసుకున్నారని బాధితులు చెప్పారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులునాయుడు మాట్లాడుతూ మాజీ సైనికుడైన వెంకటాద్రి తండ్రికి అప్పట్లో ప్రభుత్వం ఏక్ సాల్ పట్టా ఇచ్చిందని, ఇప్పుడు వెంకటాద్రి మృతితో ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు వేరే చోట డీ ఫారం పట్టా మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా సబ్‌కలెక్టర్ మాట్లాడుతూ తాటిగుంటపల్లెలో వున్న కుంట పోరంబోకు భూమిని ఇతరులకు ఏ అవసరాలకు కేటాయించకూడదని నిబంధన ఉందన్నారు. దీంతో ఆ స్థలాన్ని తహసీల్దార్ ఆన్‌లైన్‌లో నమోదు చేయలేదని తెలిపారు. ఏదేమైనా వెంకటాద్రి మృతి దురదృష్టకరమని, ఆయన కుటుంబానికి వాల్మీకిపురం మండలంలో సాగుకు అనువైన భూమిని కేటాయించేందుకు అసైన్‌మెంట్ కమిటీ ద్వారా చర్యలు తీసుకుంటామన్నారు. దీంతో పాటు కుంట పోరంబోకు భూమిని ఆక్రమించుకున్న వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించి, ప్రభుత్వ ఆస్తులను రక్షిస్తామన్నారు. ఈ సమావేశంలో వాల్మీకిపురం తహసీల్దార్ పామిలేటి, మాజీ సైనికుల సంఘం సభ్యులు, వెంకటాద్రి కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.


## డీడీఆర్‌సీని విజయవంతంగా నిర్వహించాలి

● జేసీ ఆదర్శ్ రాజేంద్రన్ 6

## పోలీసుల అనుమతి తప్పనిసరి

● ఏఎస్పీ మనోజ్ హెగ్డే 6

## 'చెక్కభజన' పుల్లయ్య

● 10 వేల మందికి పైగా శిష్యులు 6


# పెనుగాలుల బీభత్సం

● 70 ఎకరాల్లో అరటి ధ్వంసం ● రూ.2 కోట్ల మేర నష్టం

● పంటలను పరిశీలించిన అధికారులు



దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలిస్తున్న అధికారులు

రైల్వేకోడూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఆరుగాలం కష్టించే రైతుకు ప్రతి ఏటా ప్రకృతి వైపరీత్యాల రూపంలో ఎదురుదెబ్బ తగులుతోంది. మూలిగే నక్కపై తాటికాయ పడిన చందాన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మండలంలో గురువారం వీచిన పెనుగాలుల వర్షంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అరటి పంట చేతికి వచ్చి కోతకు సిద్ధంగా ఉన్న సమయంలో వీచిన పెనుగాలులకు పంట నేలకొరిగింది. అప్పులు తెచ్చి అరటి తోటలను సాగు చేసిన రైతులకు అపార నష్టం వాటిల్లడంతో ఖర్చులు కూడా రావని రైతులు వాపోతున్నారు.

మండలంలో కురిసిన అకాల వర్షాల వల్ల బలమైన గాలులు వీచడంతో అరటి పంట నేలమట్టమైంది. మండలంలోని అనంతరాజుపేట, బొజ్జావారిపల్లె, రాఘవరాజపురం, బయనపల్లె, కేసీ అగ్రహారం, ఉప్పరపల్లె తదితర గ్రామాల్లో జిల్లా ఉద్యానశాఖ అధికారి పి.రవిచంద్రబాబు, రైల్వేకోడూరు, చిట్వేలి మండలాలకు చెందిన ఉద్యానశాఖాధికారులు ఎస్.ఆసియా, ఎం.భాస్కర్ సిబ్బంది కలసి అరటి తోటలను పరిశీలించి నష్టంపై ప్రాథమిక అంచనాలు వేశారు. మొత్తం 31 రైతులకు చెందిన 52 ఎకరాల అరటి పంట నేల మట్టమైందని ఉద్యాన శాఖ అధికారులు వెల్లడించారు. అదే విధంగా రెండు ఎకరాల్లో బంతి పూలు, 1.30 ఎకరాల్లో తమలపాకు, నువ్వుల పంటలు ధ్వంసమయ్యాయి. దీంతో ముగ్గురు రైతులు నష్టపోయినట్లు ఉద్యానశాఖాధికారులు తెలిపారు. ఒక్క రైల్వేకోడూరు మండలంలోనే రూ.2 కోట్లు నష్టం వాటిల్లింది. రైతులు కష్టపడి సాగు చేస్తున్న వివిధ రకాల పంటలు నేలమట్టం కావడంతో లబోదిబోమంటున్నారు. ప్రస్తుతం మండలంలో అమృతపాణి, సుగంధాలు, ఎర్ర అరటి (కేరళ రకం), పచ్చ అరటి, గ్రాండ్-9, యాలకలు అనే రకాల అరటి పంటలను రైతులు పండిస్తున్నారు. గ్రాండ్-9 అరటి కిలో రూ.9 నుంచి రూ.10, అమృతపాణి రూ.14 నుంచి రూ.15, సుగంధాలు కిలో రూ.9 నుంచి రూ.10, ఎర్రఅరటి రూ.25, యాలకులు రూ.20- రూ.25 వరకు ధరలు పలుకుతున్నాయి. ఇలాంటి సమయంలో పెనుగాలల బీభత్సంతో అరటి కూలిపోవడంతో రైతులు చేసిన అప్పులు ఎలా తీరాలని ఆందోళన చెందుతున్నారు. తోటల్లోకి రైతులు వెళితే కూలిపోయిన తోటలను చూసి కన్నీరు మున్నీరవుతున్నారు. పంట నష్టపరిహారంపై తుది నివేదికను త్వరగా ప్రభుత్వానికి పంపుతామని అధికారులు తెలిపారు.



నేలవాలిన నువ్వుల పంట

### యథావిధిగా పెనుగాలులు

రైల్వేకోడూరు మండలంలో శుక్రవారం మళ్లీ పెనుగాలులతో కూడిన వర్షం కురిసింది. అక్కడక్కడ అరటి తోటలు కూలిపోయినట్లు రైతులు తెలిపారు. ఎండాకాలంలో ఎప్పుడూ లేని వర్షాలు ప్రస్తుతం కురుస్తున్నాయి. వర్షంతో వాతావరణం చల్లబడిందే తప్ప రైతులకు మేలు కలగలేదు. సాయంత్రం 4.30 గంటలకు గాలితో ప్రారంభమైన వర్షం 5.20 గంటల వరకు కురిసింది.

## ఇక నగదురహిత లావాదేవీలు

● జిల్లాలో 14 పంచాయతీలు ఎంపిక

● నెలాఖరుకు జిల్లా మొత్తం అమలు



మర్రిమాకులపల్లె పంచాయతీలో ఏర్పాటు చేసిన కంప్యూటర్

రాయచోటి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): స్వర్ణపంచాయతీలు.. కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీల్లో నగదు రహిత లావాదేవీలు నిర్వహించనుంది. ఇందులో భాగంగా గత రెండు రోజుల కిందట రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 500 కంప్యూటర్లను సరఫరా చేసింది. ఈ నేపథ్యంలో జిల్లాకు 14 కంప్యూటర్లను పంపిణీ చేసింది. రాజంపేట మండలంలో బ్రాహ్మణపల్లె గ్రామపంచాయతీ, పెనగలూరులో కోమంతరాజుపురం, చిట్వేలిలో మహరాజపురం, నక్కలపల్లె, చెర్లోపల్లె పంచాయతీలు, రైల్వేకోడూరు మండలంలో సూరపురాజుపల్లె, ఎస్.కొత్తపల్లె, లక్కిరెడ్డిపల్లె మండలంలో చౌటపల్లె, రెడ్డివారిపల్లె, గుర్రంకొండలో మర్రిమాకులపల్లె, రామసముద్రంలో ఎలకపల్లె, కేవీపల్లెలో మహల్‌రాజుపల్లె, మఠంపల్లె, కలికిరి మండలంలో టి.సంద్రవారిపల్లె పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం కంప్యూటర్లను సరఫరా చేసింది. త్వరలోనే మరికొన్ని పంచాయతీలకు అందించనుంది. ఈ నెలాఖరుకు జిల్లాలో ఉన్న 501 గ్రామ పంచాయతీలకు కంప్యూటర్లను ప్రభుత్వం సరఫరా చేయనుంది. దీని ద్వారా స్వర్ణపంచాయతీలు కార్యక్రమంలో భాగంగా నగదు రహిత లావాదేవీలు నిర్వహించనున్నారు. దేశవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ మేరకు త్వరలోనే కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనుంది.

హనుమంత వాహనంపై ఊరేగుతున్న పట్టాభిరాముడు



## దాసుడి సేవకు పరవశించిన పట్టాభిరాముడు

● హనుమంత వాహనంపై రాముడి నగరోత్సవం

వాల్మీకిపురం, ఏప్రిల్ 4: వాల్మీకిపురం పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉదయం సుప్రభాత సేవ, ఆలయంలో మూలవర్లకు అభిషేకం, అర్చన, తోమాలసేవలతో పూజలు జరిగాయి. భోగోత్సవమూర్తులైన సీతారామలక్ష్మణులు విశేష అలంకరణలతో ముస్తాబు కాగా ముత్యపు పందిరి వాహనంలో పురవీధుల గుండా నగరోత్సవం నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులకు ఆలయ మండపంలో వేదపండితుల మంత్రోచ్చరణల నడుమ స్నపన తిరుమంజనం వేడుకగా సాగింది. సాయంత్రం ఆలయంలో విశేష భక్తజనం నడుమ ఊంజల్‌సేవ కనుల పండుగగా నిర్వహించారు. చివరగా రాత్రికి విశేషాలంకృతుడైన సీతాలక్ష్మణ సమేత పట్టాభిరాముడిని హనుమంత వాహనంపై ఆశీనులు గావించి పురవీధుల్లో ఊరేగించగా దర్శించిన భక్తులు మంత్ర ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా వాహన సేవలో మహిళల చలిపిండి దీపారాధనలు, టీటీడీ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమాల్లో టీటీడీ డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపీనాథ్, సూపరింటెండెంట్ మునిబాలకుమార్, ఆగమ సలహాదారులు శ్రీనివాసాచార్యులు, ఆలయ అధికారులు కృష్ణమూర్తి, నాగరాజు, అర్చకులు, కృష్ణప్రసాద్‌భట్టర్, కృష్ణరాజు, భాషికాచార్యులు, ధనుష్‌భట్టర్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. కాగా బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం కల్పవృక్ష వాహనం, స్నపన తిరుమంజనం, సాయంత్రం ఊంజల్‌సేవ, రాత్రికి సింహవాహనంపై పట్టాభిరాముడి నగరోత్సవం కార్యక్రమాలు జరగనున్నాయి.

**బ్రహ్మోత్సవ శోభ:** పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలను టీటీడీ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయానికి విద్యుత్ దీపాల శోభ, సీతారామలక్ష్మణులు, ఆంజనేయస్వామి, నరసింహస్వామి, లక్ష్మీదేవి, జాంభవంతుడు, వెంకటేశ్వరస్వామి, పట్టణ ముఖద్వారాలలో స్వాగత ఆర్చిలు, రాజగోపురాలకు విద్యుత్ దీపాల శోభ విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఉత్సవాలకు భక్తులు పోటెత్తుతున్నారు.



విద్యుత్ దీపాలంకరణలో పట్టాభిరామాలయం రాజగోపురం

# ప్రగతి కోసం పరిశ్రమలు

● నియోజకవర్గానికో ఎంఎస్‌ఎంఈ పార్క్ ● ఏపీఐఐసీ ఆధ్వర్యంలో భూసేకరణ ● కడప, అన్నమయ్య జిల్లాల్లో భూముల గుర్తింపు



కడపలోని ఏపీఐఐసీ జోనల్ కార్యాలయం

(కడప-ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని సర్కారు సంక్షేమ పథకాలు అమలుచేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పారిశ్రామిక రంగంపై గురిపెట్టింది. జిల్లా కేంద్రంలో ఉన్న పారిశ్రామికవాడలే కాకుండా నియోజకవర్గాల్లో కూడా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ప్రతి నియోజకవర్గానికి మైక్రో స్మాల్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (ఎంఎస్‌ఎంఈ) పార్కు ఏర్పాటు చేయనుంది. ఇందులో భాగంగా వైఎస్సార్ కడప, అన్నమయ్య జిల్లాల పరిధిలోని నియోజకవర్గాల వారీగా ఏపీఐఐసీ ద్వారా భూసేకరణ చేపట్టింది. ఇక్కడ మౌలిక వసతులు కల్పిస్తే పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తారని ప్రభుత్వం భావిస్తోంది. వీటి ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. దీంతో ఆప్రాంత రూపురేఖలు మారనున్నాయి.

### పరిశ్రమల ఏర్పాటుకు అనువైన ప్రాంతం

పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన వనరులు కడప, అన్నమయ్య జిల్లాల్లో ఉన్నాయి. పెద్ద సంఖ్యలో భూములు ఉన్నాయి. ఖనిజ నిక్షేపాలు, రవాణా సౌకర్యం ఉంది. ఇప్పటికే కడప శివారులోని కొప్పర్తి పారిశ్రామికవాడ జిల్లాకు ఆర్థికంగా దన్నుగా ఉంది. కొప్పర్తి సౌత్ జోన్‌లో 2,695.74 ఎకరాలు, నార్త్ జోన్‌లో 3,900 ఎకరాల భూములున్నాయి. ఇక్కడ చిన్నవి, పెద్దవి కలుపుకుని సుమారు 100కు పైచిలుకు పరిశ్రమలు ఉన్నాయి. ఇక్కడ డిక్సన్ కంపెనీలో 2,200 మంది పనిచేస్తున్నారు. డీజీజీ గార్మెంట్ పరిశ్రమ నడుస్తోంది. ఇక టీవీల తయారీ కంపెనీ టెక్నోమో ప్రారంభానికి సిద్ధమవుతోంది. ఇక్కడ ఆడియో పరికరాల తయారీ కంపెనీ త్వరలో ప్రారంభించనుంది. దాదాపు 2500 మందికి ఉద్యోగాలు రానున్నాయి. నేషనల్ ఇండస్ట్రియల్ కారిడార్ కార్పొరేషన్‌లో భాగంగా సౌత్ బ్లాక్‌లో 2,595.74 ఎకరాలను సుమారు రూ.2వేల కోట్లతో ఇక్కడ అభివృద్ధి చేయనున్నారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన రోడ్లు, విద్యుత్ ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ఇక బద్వేలు సమీపంలోని గోపవరం వద్ద సెంచరీ ప్లేవుడ్ సంస్థకు వంద ఎకరాలు కేటాయించగా, అక్కడ 2.266 మందికి ఉద్యోగాలు కల్పించారు.

### ఎంఎస్‌ఎంఈ పార్కుల కోసం భూముల గుర్తింపు

ఎంఎస్‌ఎంఈ పార్కుల ఏర్పాటు కోసం ప్రతి నియోజకర్గంలో 50 ఎకరాలకు తగ్గకుండా భూములు గుర్తిస్తున్నారు. ఇక్కడ రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తే ఔత్సాహికులకు అన్నివిధాలా సహకరిస్తే పరిశ్రమలు ఏర్పడతాయని సీఎం భావిస్తున్నారు. పరిశ్రమలు ఏర్పాటయితే ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయి. కుటుంబంలో ఉద్యోగస్తులంటే ఆ కుటుంబ జీవన విధానమే మారిపోతుంది. దీర్ఘకాలిక లక్ష్యాలను దృష్టిలో పెట్టుకుని చంద్రబాబునాయుడు ముందుకెళుతున్నారు.

● కడప జిల్లాలో.. కడప, మైదుకూరు నియోజకవర్గాల్లో పార్కులకు అవసరమైన భూమి అందుబాటులో లేదు. ఇక కొప్పర్తి కమలాపురం నియోజకవర్గ పరిధిలోకి వస్తుంది. పులివెందులలోని ఆటోనగర్‌లో ఎంఎస్‌ఎంఈ కోసం 29.75 ఎకరాలు కేటాయించారు. ఇక్కడ ఐడీపీలో 565.80 ఎకరాల భూమి ఉంది. ఇప్పటికే ఇక్కడ కొన్ని పరిశ్రమలు ఉన్నాయి. జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఎర్రగుంట్లలో 209.05 ఎకరాలు, ప్రొద్దుటూరులోని చౌడూరులో 60 ఎకరాలు గుర్తించారు. బద్వేలు నియోజకవర్గం గోపవరం మండలం పీపీకుంట వద్ద 490.30 ఎకరాలు ఉంది. ఇప్పటికే ఇందులో వంద ఎకరాలను సెంచరీ ప్లేవుడ్ పరిశ్రమ కోసం కేటాయించారు.

● అన్నమయ్య జిల్లాలో.. మదనపల్లె నియోజకవర్గంలో ఎంఎస్‌ఎంఈ పార్కు ఏర్పాటుకు అవసరమైన భూమి అందుబాటులో లేదు. ఇక రాయచోటి నియోజకవర్గం శిబ్యాల వద్ద 500 ఎకరాలు, రాజంపేట నియోజకవర్గం నందలూరులో 60 ఎకరాలు గుర్తించారు. రైల్వేకోడూరు నియోజకవర్గం వైకోటలో 60 ఎకరాలు, తంబళ్లపల్లె నియోజకవర్గంలో కుక్కరాజుపల్లె వద్ద 70 ఎకరాలు గుర్తించారు. కాగా.. పీలేరు నియోజకవర్గంలో ఇప్పటికే పీలేరు, వాల్మీకిపురంలలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో భూములు ఉన్నాయి.

### భూముల గుర్తింపు..

ప్రభుత్వం ఆదేశాల మేరకు జోనల్ పరిధిలోని కడప, అన్నమయ్య జిల్లాల్లో ప్రతి నియోజకవర్గానికి ఎంఎస్‌ఎంఈ పార్క్ ఏర్పాటు కోసం భూములను గుర్తిస్తున్నాం. కడప, మైదుకూరు, మదనపల్లెల్లో భూములు అందుబాటులో లేవు. మిగతాచోట్ల ఇప్పటికే గుర్తించాం. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నాం.

- శ్రీనివాసమూర్తి, జోనల్ మేనేజరు, ఏపీఐఐసీ



# చెక్కభజన @ పుల్లయ్య

- ప్రముఖుల చేత ప్రశంసలు, అవార్డులు
- 10 వేల మందికి పైగా శిష్యులు
- విదేశాలలో సైతం ప్రదర్శనలు



కులుకు భజనలో శిష్యులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం



జడకోపు నేర్పిస్తున్న పుల్లయ్య

బద్వేలు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): రాయలసీమలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ఎంతో ప్రజాదరణ పొందుతున్న చెక్కభజన కళారూపానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంలో చెక్కభజన గురువు ఎస్.పుల్లయ్య విశేష కృషి చేస్తున్నారు. కడప జిల్లాలోని వందలాది గ్రామాలలో భజన గురువుగా సేవలందిస్తున్న పుల్లయ్య బ్రహ్మంగారిమఠం మండలంలోని ఓబయ్య, పుల్లమ్మలకు జన్మించారు. ఈయన చిన్నతనం నుంచే భక్తి పాటలు, దరువులు శాస్త్రీయంగా నేర్చుకున్నారు. చెక్కభజన, కోలాటం, జడకోపు కళారూపాలలో ఆసక్తి పెంచుకున్నారు. ప్రకాశం జిల్లా నరప గ్రామానికి చెందిన భజన సుబ్బయ్య దగ్గర శిష్యరికం పొందారు. అనేక మంది కళాకారులకు పుల్లయ్య శిక్షణ ఇచ్చారు. వారి శిష్యులే తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వివిధ గ్రామాలలో ప్రదర్శనలు ఇస్తున్నారు. ఇప్పటివరకు పుల్లయ్య 10 వేలమంది కళాకారులకు శిక్షణ ఇచ్చారు. ఈయన శిష్యులే సుమారు 200 మంది గురువులుగా ఎదిగారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోనే గాక ఇతర రాష్ట్రాలైన హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, ఢిల్లీ, బిహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి, ఇటలీ, స్విట్జర్లాండ్ దేశాలలో కూడా సుమారు 5 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు. విదేశాలలో కూడా ప్రదర్శనలిచ్చి మంచి పేరు ప్రఖ్యాతులు గడించారు. గురువులుగా ఎదిగి చెక్కభజన కళారూపాన్ని ముందుతరాలలోకి తీసుకెళుతున్నారు. రామాయణం, భారతం, భాగవతం కథలను, భక్తిగీతాలను, జానపద గేయాలను మేళవించి చెక్క భజన కులుకు భజనగా రూపాంతరం చెందడంతో పుల్లయ్య ఆద్యుడుగా చెప్పుకుంటున్నారు. 200 పాటలను 20 క్యాసెట్లుగా పుల్లయ్య రూపొందించారు. పుల్లయ్య ప్రతిభను గుర్తించిన అప్పటి ప్రొఫెసర్ కృష్ణారెడ్డి, యువజన సర్వీసుల డైరెక్టర్ డాక్టర్ గోవిందరెడ్డి, సీపీ బ్రౌన్ గ్రంథాలయ వ్యవస్థాపకులు జానమద్ది హనుమచ్ఛాస్త్రి, సమాచార పౌర సంబంధాల శాఖాధికారులు తనకు సలహాదారులుగా, మార్గదర్శకులుగా వ్యవహరించారని, ఈశ్వర్‌రెడ్డి సూచనలతో తన కళానైపుణ్యం మెరుగుదిద్దుకున్నానని పుల్లయ్య చెప్పుకుంటూ ఉంటారు. రాయలసీమలో ప్రముఖ కళగా చెప్పే చెక్కభజనను శాస్త్రీయ పద్ధతులను జోడించి అడుగుల తీరును మరింత విస్తృతపరిచామని పుల్లయ్య తెలిపారు. భక్తికి, జనాదరణకు అనుగుణంగా చెక్కభజన, కులుకుభజన కళారూపాన్ని మలుచుకుంటూ వెళుతున్న పుల్లయ్య తెలుగు విశ్వవిద్యాలయం 2001లో జానపద కళావిభాగంలో ఇన్‌స్ట్రక్టర్‌గా నాలుగు నెలల పాటు సేవలందించారు. పూర్వం చెక్క భజనకు డోలు, డొలక్, హార్మోని, సంగీత వాద్యాలుగా ఉండగా ప్రస్తుతం క్లారినెట్, కీబోర్డులను ఉపయోగిస్తున్నారని, అయితే ఆహుతులను బట్టి ఏ వాయిద్యానికి ఉన్న ప్రాధాన్యత వాటికి ఉందని సంప్రదాయ వాయిద్యాల గొప్పతనం గురించి అందరికీ తెలిసిందని పుల్లయ్య అంటారు.



ఢిల్లీలో రిపబ్లిక్‌డే వేడుకల్లో ప్రదర్శన ఇస్తున్న పుల్లయ్య బృందం

## పుల్లయ్యకు అవార్డుల పంట



అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో అవార్డు అందుకుంటున్న పుల్లయ్య

చెక్కభజన, కులుకు భజనలో ప్రావీణ్యం సాధించిన పుల్లయ్యకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపుతో పాటు అనేక కళా, సాంస్కృతిక సంస్థల అవార్డులు కూడా లభించాయి. 2001 జనవరి 26న రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో అప్పటి ప్రధాని వాజ్‌పేయిని కలుసుకునే అవకాశం పుల్లయ్య బృందానికి లభించింది. చెక్కభజన కళా ప్రదర్శన పట్ల ఆసక్తి చూపిన పుల్లయ్య బృందానికి విందు ఇచ్చారు. అలాగే జనవరి 26న అప్పటి రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం సమక్షంలో ఢిల్లీలో పుల్లయ్య బృందం చెక్కభజనను ప్రదర్శించింది. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) నిర్వహించిన తెలుగు జానపద కళోత్సవంలో తానా అధ్యక్షురాలు పద్మశ్రీ నుంచి పుల్లయ్య అవార్డు అందుకున్నారు. 1985లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నుంచి అవార్డు అందుకున్నారు. 1989లో రాష్ట్ర సమాచార శాఖ నుంచి ప్రశంసాపత్రం, 1991లో రాష్ట్ర స్థాయి యువజన అవార్డును అందుకున్నారు. 2004లో ఇటలీలో వాటికన్ నగరంలో నెలపాటు ప్రదర్శన ఇచ్చి అక్కడ ఆయన ఆశీర్వాదాన్ని అందుకున్నారు. 2009లో బి.మఠం మండలంలోని ఈశ్వరీదేవి మఠంలో 24 గంటల పాటు ప్రదర్శన ఇచ్చారు. అలాగే 2016లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా అవార్డు అందుకున్నారు. 500 మంది కళాకారులతో కృష్ణా పుష్కరాలలో ప్రదర్శన ఇచ్చారు. రాజభవన్‌లో ప్రదర్శనలు ఇచ్చారు. 1991లో అప్పటి ముఖ్యమంత్రి జనార్ధన్‌రెడ్డితో అవార్డు పొందారు. తెలుగు విశ్వవిద్యాలయం వారిచే ఉగాది పురస్కారం, ఆంధ్రప్రదేశ్ యూత్ అవార్డు, టీటీడీ పురస్కారం కూడా లభించింది. ఇలాంటి అనేక అవార్డులు, రివార్డులు,సన్మానాలు, సత్కారాలు అనేకం కులుకు భజన పుల్లయ్య పొందడం విశేషం. ఇన్ని అవార్డులు ప్రముఖుల చేత ప్రశంసలు పొందిన కులుకుభజన పుల్లయ్యకు సొంత ఇల్లు లేదు. ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహించి పుల్లయ్యకు ఆర్థికసాయం అందించి సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన శిష్యులు కోరుతున్నారు.



ఇటలీ దేశంలో అవార్డు అందుకుంటున్న పుల్లయ్య

# జానపద కళలకు జీవం పోస్తున్న కత్తి

- 4 వేల మంది కళాకారులకు శిక్షణ
- ఉమ్మడి రాష్ట్రాల్లో ఎన్నో ప్రదర్శనలు
- పలు నంది అవార్డులు రామలింగారెడ్డికి సొంతం



భీముడి వేషధారణలో కత్తి రామలింగారెడ్డి

సంబేపల్లె, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): సమాజంలో ఎంతో మంది కళాకారులను చూస్తూ ఉన్నాం చెక్కభజనలు, కోలాటాలు, లంబాడీ నృత్యాలు, మల్లెదర కుక్కలు, పిల్లనగ్రోవి, నృత్యాలు, కూచిపూడి నృత్యాలు ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో కలవు. అందులో కలలు 64 అందులో జానపదం ఒకటి. జానపదం అనగానే అందరికీ గుర్తుకొచ్చేవి పల్లెటూర్లు, పచ్చని పొలాలు, పిచ్చుకలు, గువ్వలు చేసే వాటి శబ్దాలు, వరినాట్లు వేస్తూ మహిళలు పాడే పాటలు అందరికీ వినసొంపుగా ఉంటూ జానపద పాటలు అందరి మనసులను ఆనందింపజేస్తాయి. ఇలాంటి జానపద కలలకు జీవం పోస్తూ కళామ్మతల్లి ముద్దుబిడ్డగా పేరు సాధించాడు కత్తి రామలింగారెడ్డి. ఎంతోమంది కళాకారులను తీర్చిదిద్ది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎన్నో నృత్య ప్రదర్శనలు చేసి తనదైన శైలిలో అందరినీ మెప్పించి ఎన్నో అవార్డులను సొంతం చేసుకుని 2024లో మనం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నంది అవార్డు సొంతం చేసుకుని డాక్టరేట్‌ను పొందారు. ఆయన సొంత ఊరు సంబేపల్లె మండలం గున్నికుంట్ల గ్రామం, కత్తివాండ్లపల్లె. కత్తి నారాయణమ్మ, వెంకటరెడ్డిల దంపతులకు చెందిన ఈయన తండ్రి జానపద పాటలతో ఆకర్షితుడై తండ్రిని ఆదర్శంగా తీసుకుని జానపదంపై పట్టు సాధించారు. శ్రీలక్ష్మి వెంకటేశ్వర నాట్య కళామండలి స్థాపించి 45 సంవత్సరాలుగా సుమారు 4 వేల మంది జానపద కళాకారులకు శిక్షణ ఇచ్చి తిరుమల-తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కోలాటాలు, చెక్కభజనలను ప్రదర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం భజన మండలిలో సుమారు 110 బృందాల రిజిస్ట్రేషన్ ఉచితంగా చేయించినట్లు తెలిపారు. కడప, చిత్తూరు జిల్లాల కలెక్టర్లతో పాటు టీటీడీ ఈవో ఆర్జనై జర్ల ద్వారా సన్మానాలు, ప్రశంసలు పొందారు. హైదరాబాదులో గత ఏడాది డిసెంబరులో జరిగిన పోటీల్లో మనం సంస్థ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో వేణుగోపాలచారి చేతుల మీదుగా నంది అవార్డుతో పాటు డాక్టరేట్ సొంతం చేసుకున్నారు.



రామలింగారెడ్డి ఆధ్వర్యంలో కోలాటం ప్రదర్శన



అవార్డు అందుకుంటున్న రామలింగారెడ్డి

### సంతోషంగా ఉంది



గ్రామీణ ప్రాంతంలో ఎంతోమందిని కళాకారులుగా తీర్చిదిద్దడం సంతోషంగా ఉంది. తిరుమల-తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన కోలాటాలు, చెక్కభజనలు భజన బృందాలుగా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించి వారిని ప్రోత్సహించడం జరుగుతుంది. ప్రాచీన కలలను కాపాడడం, ఆదరించడం ఎంతో సంతృప్తినిస్తోంది.

- కత్తి రామలింగారెడ్డి


## డీడీఆర్‌సీని విజయవంతంగా నిర్వహించాలి : జేసీ



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ ఆదర్శ్ రాజేంద్రన్

రాయచోటి(కలెక్టరేట్), ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఇన్‌చార్జి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 8న నిర్వహించబోయే డీడీఆర్‌సీ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఈ నెల 8న జరగబోయే డీడీఆర్‌సీ (డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ రివ్యూ కమిటీ) సమావేశంపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లా అధికారులందరూ వారి శాఖలకు సంబంధించిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర నివేదికలను అందజేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడికి రిమాండ్



నిందితుడి అరెస్టు చూపుతున్న టూటౌన్ పోలీసులు

మదనపల్లెఅర్బన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): హత్యాయత్నం కేసులో నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు టూటౌన్ ఎస్ఐ తెలిపారు. పోలీసుల వివరాల మేరకు కలికిరి మండలం, పొట్టేకుల వారిపల్లెకు చెందిన వేణుగోపాల్‌రెడ్డి(47) తన భార్యకు మరొకరితో వివాహేతర సంబంధం ఉందని అనుమానించాడు. ఈ నెల 1న రాత్రి 7.30 గంటల సమయంలో రాంనగర్ పార్కులో ఉన్న సురేంద్రరెడ్డిపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిని అడ్డుకున్న మరొక వ్యక్తి శ్రీనివాసులుపై కూడా దాడి చేశాడు. ఇందులో గాయపడిన ఇరువురూ చికిత్స పొందుతున్నారు. కాగా, ఈ కేసులో నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రమణ, హెడ్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## రేపు షూటింగ్‌బాల్ జట్టు ఎంపిక

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): స్థానిక నిమ్మనపల్లె బైపాస్ రోడ్డులోని ప్రైమ్ స్పోర్ట్స్ ఎరీనాలో ఈ నెల 6న ఉదయం 9 గంటల నుంచి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ జిల్లా బాల, బాలికల జట్లు ఎంపిక చేస్తున్నట్లు షూటింగ్‌బాల్ జిల్లా కార్యదర్శి గౌతమి తెలిపారు. 2008 ఏప్రిల్ 1 తరువాత పుట్టిన వారు పోటీలకు అర్హులని, తమ ఆధార్ కార్డును తప్పక తీసుకురావాలని చెప్పారు. వివరాలకు 6281881022ను సంప్రదించాలన్నారు.

# కార్యకర్తలకు టీడీపీ అండగా ఉంటుంది

- ఐటీడీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ చింతకాయల విజయ్



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటేశ్ ఆరోగ్యస్థితిపై వైద్యులతో మాట్లాడుతున్న విజయ్

మదనపల్లెటౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): టీడీపీ కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఐటీడీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల విజయ్ తెలిపారు. మదనపల్లెలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఐటీడీపీ పార్లమెంట్ కార్యదర్శి వేల్పుల వెంకటేశ్‌ను శుక్రవారం ఆయన పరామర్శించారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తనయుడు జునైద్ అక్బారీలతో కలిసి స్థానిక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటేశ్‌ను పరామర్శించి, ఆయన కుటుంబీకులకు ధైర్యం చెప్పారు. వెంకటేశ్ వైద్యఖర్చులకు గానూ రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా అజయ్ విలేకర్లతో మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వెంకటేశ్‌ను కాపాడుకోవడానికి పార్టీ అధిష్ఠానం కృత నిశ్చయంతో ఉందన్నారు. మంత్రి లోకేశ్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, శ్రీరామ్ చినబాబు వెంకటేశ్ ఆరోగ్యస్థితిపై ప్రతిరోజూ ఆరా తీస్తున్నారన్నారు. వెంకటేశ్ ముగ్గురు పిల్లలను ఎన్టీఆర్ ట్రస్టు తరఫున చదివించి ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎస్‌ఏ మస్తాన్, దొరస్వామినాయుడు, పూలకుంట్ల హరిబాబు, చిన్న మహేష్, పఠాన్ ఖాదర్‌ఖాన్ పాల్గొన్నారు.

## కలికిరిని ఎడ్యుకేషన్ హబ్‌గా చేశాం

- ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ రెడ్డి

కలికిరి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): కలికిరిని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దామని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. జేఎన్టీయూ వస్తే జిల్లాకు యూనివర్సిటీ లేనిలోటు తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో క్రీడోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడారు. కలికిరిలో ఇంజినీరింగ్ కళాశాల, సైనిక్ స్కూల్, మూడు పాలిటెక్నిక్ కళాశాలలు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఉర్దూ జూనియర్ కళాశాల, బాలికల గురుకుల పాఠశాలలతోపాటు సీఆర్పీఎఫ్, ఐటీబీపీ, బీఎస్ఎఫ్‌లాంటి ప్రతిష్ఠాత్మక సంస్థలను ఏర్పాటు చేయడానికి నిరంతరం శ్రమించినట్లు చెప్పారు. జేఎన్టీయూకు ఆనుకునే 1200 ఎకరాలతో పారిశ్రామికవాడను కూడా సిద్ధం చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఈ కళాశాల సర్వతోముఖాభివృద్ధికి చేయూతనివ్వాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు చంద్రశేఖర్ రాజు మాట్లాడుతూ క్రీడారంగంలో కష్టపడితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. 2014 నుంచి 2024 వరకూ తాను పాల్గొన్న జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో తప్పనిసరిగా మెడల్ సాధించా అన్నారు. తన కష్టానికి ప్రతిఫలంగానే ఆరు రకాల ప్రభుత్వ ఉద్యోగాలు తనముందు నిలిచాయన్నారు. చివరికి ఆదాయ పన్ను శాఖను ఎంచుకున్నట్లు చెప్పారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ త్యాగరాజు, కళాశాల హెచ్‌ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీకి ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ

- జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి సురేశ్

రాయచోటికలెక్టరేట్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీకి సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని, దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతులశాఖ అధికారి సురేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన వారు రాయచోటిలోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం (గిరిజన బాలుర పాఠశాల వెనుక, రాజంపేట రోడ్డు)లో దరఖాస్తులు పొంది అక్కడే సమర్పించాలన్నారు.

## ఆస్తి పన్ను చెల్లింపుదారులకు శుభవార్త

- 30 లోపు చెల్లిస్తే 5 శాతం పన్ను రాయితీ

రాయచోటిటౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఆస్తి పన్ను చెల్లింపుదారులకు రాష్ట్ర మున్సిపల్‌శాఖ శుభవార్త చెప్పింది. ఈ నెల 30వ తేదిలోపు ఆస్తిపన్ను చెల్లిస్తే 5 శాతం పన్ను రాయితీ ఇస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు రాయచోటి మున్సిపల్ కమిషనర్ వాసుబాబు శుక్రవారం తెలిపారు. అయితే పన్ను డిమాండ్ నోటీసులను ఆన్‌లైన్‌లో విడుదల అయ్యాక ఈఆర్‌పీ ద్వారా పన్ను చెల్లింపు ఆప్షన్ వస్తుందని, అందుకోసం ఈ నెల 6 నుంచి వేచి చూడాలన్నారు. ఈ సదావకాశాన్ని రాయచోటి పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

పీలేరు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): పీలేరు పట్టణం కడప రోడ్డులోని మద్యం దుకాణం వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు పీలేరు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. ఆయన కథనం మేరకు గురువారం రాత్రి సుమారు 12.40 గంటల సమయంలో మద్యం దుకాణం వద్ద గుర్తు తెలియని శవం ఉన్నట్లు సమాచారం అందడంతో తమ సిబ్బంది అక్కడికి వెళ్లి మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. మృతుడు లైట్ బ్లూ కలర్ రంగు టీ-షర్టు, నలుపు రంగు షార్ట్ వేసుకుని ఉన్నాడని, అతని వయస్సు 35-40 ఏళ్ల మధ్య ఉంటుందని, అతని కుడి భుజంపై పచ్చబొట్టు ఉందన్నారు. ఎవరైనా గుర్తిస్తే 9440796744, 9440796745 నెంబర్లకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## పోలీసుల అనుమతి తప్పనిసరి

- ఏఎస్పీ మనోజ్‌హెగ్డే



ముస్లిం మైనార్టీ నేతలతో సమావేశమైన ఏఎస్పీ

రాజంపేటటౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ బిల్లులను లోక్‌సభలో ఆమోదించిన సందర్భంగా ముస్లిం సమాజం తరపున ఎవరైనా నిరసనలు, ధర్నా కార్యక్రమాలు చేపట్టాలంటే ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని రాజంపేట ఏఎస్పీ మనోజ్‌హెగ్డే ముస్లింలకు సూచించారు. శుక్రవారం రాజంపేట పట్టణ పోలీసుస్టేషన్‌లో పట్టణ మసీదుల కమిటీల సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ కొంతమంది ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తారని అలాంటివారి మాటలు నమ్మకూడదన్నారు. ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు, ధర్నాలు చేపడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ పి.రాజా, ఎస్ఐ లక్ష్మీప్రసాద్, పట్టణంలోని మసీదుల కమిటీల సభ్యులు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురు యువకులపై కేసు నమోదు



యువకులను అరెస్టు చేసిన పోలీసులు

రాయచోటిటౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని మదనపల్లె రోడ్డులో గురువారం సాయంత్రం స్కూటీపై వేగంగా, నిర్లక్ష్యంగా స్టంట్‌లు చేస్తూ బైక్ నడిపిన ఇరువురు యువకులను అదుపులోకి తీసుకుని వారిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు రాయచోటి అర్బన్ సీఐ బీవీ చలపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ యువకులతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేని యువకులకు స్కూటీని ఇచ్చిన యజమానిని కూడా నిందితుడిగా చేర్చామన్నారు. తమ పిల్లలకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరూ ఎలాంటి వాహనాలను ఇవ్వకూడదని, తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు.

## వివాహిత అదృశ్యం

- పోలీసులకు ఫిర్యాదు

కలకడ, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవళంపల్లెకు చెందిన వివాహిత గీత(42) అదృశ్యంపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ హరిబాబు తెలిపారు. ఇంటి పనుల విషయంలో గీతను ఆమె భర్త చెన్నయ్య మందలించడంతో గత నెల 26న ఆమె ఇంటి నుంచి వెళ్లిపోయింది. చుట్టుపక్కల, బంధువులను విచారించినా ఆచూకీ తెలియకపోవడంతో భర్త పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

## పులివెందుల డీఎల్‌డీవోగా విజయలక్ష్మి

కలికిరి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): పులివెందుల డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారిగా వి.విజయలక్ష్మిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కర్నూలు జిల్లా పత్తికొండలో పనిచేస్తూ గత కొంతకాలంగా సెలవులో వున్న విజయలక్ష్మి సెలవు ముగించుకుని ఫిబ్రవరి 19న పోస్టింగ్ కోసం విన్నవించింది. దీనిపై పంచాయతీరాజ్ కమిషనరు పంపిన నివేదికను పరిశీలించిన ప్రభుత్వం ఆమెను పులివెందుల డీఎల్డీవోగా నియమించింది. ఈ మేరకు పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్య దర్శి శశిభూషణ్‌కుమార్ శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

## చట్టాలపై అవగాహన అవసరం

కడప రూరల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): పారా లీగల్ వాలంటీర్లు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌లో పనిచేసే వారు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డీఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బాబాఫక్రుద్దీన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్‌లో అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బెయిల్, అప్పీల్, ష్యూరిటీలు, సాధికార కమిటీ, చట్టపరమైన సహాయం, డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్‌లపై వివరించారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శాంత, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

# పసుపు.. బంగారమాయే

- చేతికి వస్తున్న పసుపు పంట
- క్రమేణా పెరుగుతున్న ధరలు
- మార్చి 15న క్వింటా రూ.8,500
- ఏప్రిల్ 3న క్వింటా రూ.12,499
- రెండు వారాల్లో రూ.4వేలు పెంపు
- అన్నదాతల్లో ఆనందం

కడప రూరల్/ చాపాడు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా 4170.68 ఎకరాలలో రైతులు పసుపు పంటను సాగుచేశా రు. ఎకరాకు రూ.30 నుంచి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చినట్లు రైతులు చెబుతున్నారు. ఈ లెక్కన 4170 ఎకరాలకు దాదాపు 1,50,000ల నుంచి 1,80,000ల క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చినట్లు అంచనా.. ఇప్పటి వరకు కడప మార్కెట్ యార్డులో 50వేల క్వింటాళ్ల వరకు రూ.61.50 కోట్ల విలువ చేసే పసుపు విక్రయాలు జరిగినట్లు వ్యాపారస్తులు భావిస్తున్నారు. ఈ సీజన్ ముగిసే వరకు రూ.200 కోట్లు వ్యాపారం జరుగుతుందని చెబుతున్నారు.



చింతకొమ్మదిన్నె మండలం వెంకటగారిపల్లెలో కల్లాల్లో ఆరబోసిన పసుపు

### పెరుగుతున్న పసుపు సాగు

జిల్లాలో పసుపు పంట సాగు గణనీయంగా పెరుగుతోంది. గత రెండేళ్ల నుంచి పసుపు పంటకు ఆశించిన దిగుబడులతో పాటు మంచి ధరలు ఉండడంతో రైతన్న ల్లో పంట సాగుకు ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో 2024 జూన్ నెలలో ఖరీఫ్ సాగు కింద 4170.68 ఎకరాలలో 23 మండలాల్లో పసుపు పంటను రైతులు సాగుచేశారు. ఇందులో మైదుకూరు మండలంలో అత్యధికంగా 1011.38 ఎకరాలలో సాగు చేయగా బి.కోడూరులో అత్యల్పంగా 00.80 ఎకరాలలో సాగుచేశారు.

> పసుపు పంట సాగు చేసిన రైతన్నల ఇంట సిరులు నిండుతున్నాయి. పసుపు ధరలు రోజు రోజుకు పెరుగుతుండటంతో రైతన్న కష్టానికి తగ్గ ఫలితం దక్కుతోంది. కడప మార్కెట్‌లో గురువారం క్వింటా రూ.12,700 ధర పలికింది. మూడు రోజుల నుంచి ఆశాజనకంగా ధరలు పలుకుతున్నాయి. గత నాలుగేళ్ల నుంచి చతికిలపడిన పసుపు ధరలు ఒక్కసారిగా ఎగబాకడంతో రైతులకు మంచి ఆదాయం వస్తోంది. ఈ ధరలు మరింతగా పెరి గే అవకాశం ఉందని వ్యాపారవర్గాలు పేర్కొంటున్నాయి.

### ముమ్మరంగా తవ్వకాలు

జిల్లాలో పసుపు పంట తవ్వకాలు ముమ్మరంగా సాగుతున్నాయి. 2024 జూన్‌లో సాగైన పంట 9 నెలల తరువాత మార్చిలో చేతికి వచ్చింది. ఒక్కసారిగా పశుపు తవ్వకాలు రావడంతో వాటి పనుల్లో రైతులు బిజీబిజీగా ఉన్నారు. కొన్ని ప్రాంతాల్లో తవ్వకాలు పూర్తైన చోట పసుపును కాల్చి కల్లాల్లో ఆరబోశారు. కొంత మంది రైతులు ఆయా గ్రేడులను తయారు చేసి విక్రయాలకు మార్కెట్‌కు తరలిస్తున్నారు. నాలుగు వంతుల్లో ఇప్పటికే ఒక వంతు పసుపును రైతులు విక్రయించారు. మిగిలిన రైతులు మార్కెట్‌లో ధరలు రోజురోజుకు పెరుగుతుండడంతో మరింత రేటు వస్తుందనే ఆశతో నిల్వ ఉంచుతున్నారు.

### క్రమేణా పెరుగుతున్న ధరలు

2024-25లో సాగైన పసుపు పంట ఇప్పుడిప్పుడే కడప వ్యవసాయ మార్కెట్‌కు వస్తుంది. ఈ తరుణంలో క్రమేణా ధరలు పెరుగుతున్నాయి. మరింతగా ధరలు పెరిగే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి. గత నెల మార్చి మొదటి వారంలో క్వింటా పసుపు రూ.8,000ల వరకు ఉండగా ఆ తరువాత క్రమేణా పేరుగుతూ మార్చి 30 నాటికి రూ. 11,300లకు చేరింది. ఆ తరువాత 4 రోజుల్లోనే రూ.1200లు పెరిగి ప్రస్తుతం రూ.12,499ల ధర పలుకుతోంది. మరింతగా ధరలు పెరుగుతాయన్న ఆశతో రైతులు తమ పంట ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించకుండా నిల్వ చేశారు. దీంతో మార్కెట్‌లో విక్రయాలు మందకొడిగా సాగుతున్నాయి.

### కోస్తా జిల్లాల్లో పంట దెబ్బతినడతోనే ధరలు

కొస్తా జిల్లాల్లో తుఫానుల కారణంగా పసుపు పంట దెబ్బతినడంతోనే పసుపు ధరలు క్రమేణా పెరుగుతున్నాయని ట్రేడర్లు భావిస్తున్నారు. దుగ్గిరాల మార్కెట్ యార్డు పరిధిలోని ప్రకాశం, గుంటూరు, విజయవాడ తదితర జిల్లాల్లో తుఫానుల కారణంగా పంట ఉత్పత్తులు గణనీయంగా తగ్గిపోయాయి. అదే సమయంలో మన జిల్లాలో విస్తారంగా సాగైన పసుపు పంటకు తుఫానుల తాకిడి లేకపోవడంతో ఎకరాకు 30 నుంచి 40 క్వింటాళ్ల మేర ఆశించిన దిగుబడులు రావడంతో పాటు ధరలు కూడా ఆశాజనకంగా ఉన్నాయంటున్నారు. పైగా ఏపీలోని పసుపు బగ్లాదేశ్‌తో పాటు ఇతర పోరుగు దేశాలకు ఎగుమతి అవుతుందని.. ఈ కారణంగా కూడా ధరలు పెరుగుతున్నాయని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి.

#### ఎకరాకు 40 క్వింటాళ్లు పండింది



2.70 ఎకరాలలో పసుపు పంటను సాగు చేశారు. ఎకరాకు ఎండిన పసుపు 40 క్వింటాళ్లు దిగుబడి వచ్చింది. మొత్తం 120 క్వింటాళ్లు పంట పండింది. ఏడాది పొడవునా కుటుంబ సభ్యులమంతా కష్టపడ్డాము. ఆశించిన రీతిలో పంట దిగుబడి వచ్చింది. మంచి ధరలు ఉండడం సంతోషంగా ఉంది.

- బత్తల శ్రీనివాసులు, రైతు, సీతారామపురం గ్రామం. చాపాడు మండలం

## 175 బస్తాల చౌక బియ్యం స్వాధీనం



పట్టుబడిన బియ్యం బస్తాలతో ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు

చెన్నూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్పరపల్లె సమీపంలోని ఓ ఖాళీ స్థలంలో అక్రమంగా రవాణా చేసేందుకు నిల్వ ఉంచిన 175 బస్తాల చౌక బియ్యాన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు శుక్రవారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నారు. చెన్నూరుకు చెందిన బ్రహ్మయ్య వివిధ ప్రాంతాల నుంచి బియ్యాన్ని సేకరించి వాటిని 175 బస్తాలుగా చేర్చి ఓ వాహనంలో బయటికి తరలించేందుకు సిద్ధంగా పెట్టుకున్నాడు. ఈ విషయం తెలియడంతో కడప ప్రాంతీయ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెం టు అధికారి శ్రీనివాసరావు సిబ్బందితో దాడి చేసి బియ్యం పట్టుకున్నారు. బ్రహ్మయ్య, వెంకటసుబ్బయ్య అనే వ్యక్తులపై స్థానిక పోలీసుస్టేషనులో కేసు నమోదు చేశారు. 175 బస్తాల విలువ రూ.6,94,450 ఉంటుందని తెలిపారు. బియ్యాన్ని మండల ఆర్ఐ కౌశిక్, వీఆర్వో ద్వారా పంచనామా చేయించి సీఎస్‌డీటీ మనోజ్‌కు అప్పగించామని తెలిపారు. విజిలెన్స్ ఇన్‌స్పెక్టరు ఎం.శివన్న, ఏవో బాల గంగాధర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం... నిందితుడి అరెస్టు

పులివెందుల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పార్నపల్లె రోడ్డులో కోతిసమాధి వద్ద గంజాయి విక్రయిస్తున్న చట్టా మల్లికార్జున అనే యువకుడి అరెస్టు చేసి.. 1.07కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ సీఐ నరసింహులు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 1గంట ప్రాంతంలో చిన్నరంగాపురానికి చెందిన చట్టా మల్లికార్జున గంజాయి విక్రయిస్తున్నాడని సమాచారం అందిందన్నారు. ఈ మేరకు తమ సిబ్బందితో దాడి చేసి మల్లికార్జునను అరెస్టు చేసి... కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టింగ్ పెట్టిన వ్యక్తి అరెస్టు

కడప(క్రైం), ఏప్రిల్4 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ బోర్డుకు సంబంధించి మతాలను రెచ్చగొట్టే విధంగా పోస్టింగ్‌లు పెట్టిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఒన్‌టౌన్ పోలీసులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల వక్ఫ్ బోర్డుకు సంబంధించి బిల్లును ఆమోదించింది. దీనిపై కడపకు చెందిన మహ్మద్ జాకీర్ హుస్సేన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మతాలను రెచ్చగొట్టేలా సోషియల్ మీడియాలో పోస్టులు పెట్టాడు. ఈ మేరకు అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా, మతాలను రెచ్చగొట్టేలా ఎవరైనా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కఠినచర్యలు తీసుకుంటామని వన్‌టౌన్ సీఐ రామక్రిష్ణ హెచ్చరించారు.

## రవాణా పేరుతో సరుకును కాజేసిన ఇద్దరు అరెస్టు



మాట్లాడుతున్న బద్వేలు రూరల్ ఇన్‌స్పెక్టరు నాగభూషణం

గోపవరం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): రవాణా పేరుతో సరుకును కాజేసిన ఇద్దరు నిందితులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. బద్వేలు రూరల్ సీఐ నాగభూషణం వివరాల మేరకు.. ఆకుల మహేశ్, పుంగవనం శివకుమార్ తరచూ వాహనాలను సరుకు రవాణా కోసం పంపుతుంటారు. ఆకుల మహేశ్ తన మినీ లారీకి శివకుమార్ సహాయంతో నెంబర్ ప్లేటు మార్చి ఆర్సీ, ఎఫ్‌సీ పర్మిట్, ఆధార్, డ్రైవింగ్ లైసెన్సు నకిలీవి తయారు చేశాడు. వీటితో నెల్లూరుకు చెందిన తన స్నేహితుడిని డ్రైవర్‌గా పెట్టి గత నెల 20వతేదీ గోపవరం పరిధిలోని సెంచరీ ఫ్యాక్టరీకి చెందిన సుమారు రూ.5లక్షల విలువ గల ఫ్లైవుడ్ మెటీరియల్‌ను లోడ్ చేసుకుని కలకత్తాకు పంపాడు. అయితే లోడును నెల్లూరులోని ఒక రూములో దించి ఫోన్లు స్విచ్ ఆఫ్ చేశారు. గత నెల 25న ఇదే విధంగా రూ.5 లక్షల విలువ గల పామాయిల్ డబ్బాలను లోడ్ చేసుకుని చేరవేయాల్సిన పాయింట్‌కు చేర్చకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నాడు. దీనిపై నెల్లూరు జిల్లా ముత్తుకూరు పోలీసులకు ఫిర్యాదు రాగా గత నెల 31 తేదీన అక్కడ కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా శుక్రవారం నిందితులను పీపీకుంట సమీపంలో బద్వేలు రూరల్ సీఐ అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5లక్షల ఫ్లైవుడ్ మెటీరియల్‌ను, నకిలీ రికార్డులు తయారు చేయడానికి ఉపయోగించిన శివకుమార్ సెల్‌ఫోను స్వాధీనం చేసుకున్నారు.

## కడప ఆరోగ్యశాఖ వైద్య సేవల డిప్యూటీ డైరెక్టర్ బదిలీ

కలికిరి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): కడప ఆరోగ్య వైద్య సేవల ప్రాంతీయ సంచాలకుల కార్యాలంలో డిప్యూటీ డైరెక్టరుగా పనిచేస్తున్న పి.భక్తవత్స లం బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆయనకు జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ మంగళగిరిలోని వైద్య సేవల రిక్రూట్‌మెంట్ బోర్డులో నియమించింది. పదిహేను రోజుల్లోగా ఆయన పదోన్నతి స్థానంలో చేరాలని కూడా ఆదేశిస్తూ ఆరోగ్య వైద్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## విద్యకు మించిన ఆస్తి లేదు : ఎమ్మెల్యే మాధవి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవి, ఏవీఆర్ విద్యాసంస్థల అధినేత ఎ.వెంకటేశ్వర్లు, టీడీపీపొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి





యూకేజీ గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు పొందిన చిన్నారులతో ఏవీఆర్ విద్యాసంస్థల అధినేత ఎ.వెంకటేశ్వర్లు

కడప ఎడ్యుకేషన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): విద్యకు మించిన ఆస్తి లేదని కడప నియోజకవర్గం శాసనసభ్యురాలు మాధవి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం కడప నగరం ఎన్‌జీఓ కాలనీలోని గురుకుల విద్యాపీఠ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ అన్యువల్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఏవీఆర్ విద్యాసంస్థల అధినేత ఎ.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ప్రధానంగా క్రమశిక్షణ పట్టుదలతో సాధించలేనిదంటూ ఏమీలేదని చెప్పారు. తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు చక్కగా చదువుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ వీరకుమారి, ప్రిన్సిపల్ మునిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ బిల్లుపై వైసీపీ ద్వంద్వ వైఖరి

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి



మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

కడప ఎర్రముక్కపల్లె, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): వైసీపీ లోక్‌సభలో ఒకలా.. రాజ్య సభలో మరోలా ద్వంద్వ వైఖరిని అవలంభిస్తోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం నగరంలోని ద్వారకా నగర్‌లోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు అమెండ్‌మెంట్ బిల్‌కు సంబంధించి వైసీపీ లోక్‌సభలో ఒక వైఖరి.. రాజ్యసభలో మరో వైఖరి ప్రదర్శించిందన్నారు. లోక్‌సభలో బిల్లును వ్యతిరేకిస్తున్నామని చెబుతూ ఒక ఎంపీ కూడా బిల్లు వ్యతిరేకంగా మాట్లాడలేదని చెప్పారు. రాజ్యసభలో మాత్రం ఏడుగురు ఎంపీలు వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటు వేశారని చెప్పారు. టీడీపీ ఎన్డీఏలో భాగస్వామ్యం కాబట్టి బహిరంగంగా బిల్లును మూడు సవరణలతో ప్రతిపాదనలు చేయడం జరిగిందన్నారు. ఆ మూడు ప్రతిపాదనలు కూడా కేంద్రం ఆమోదించిందని చెప్పారు. సవరణలు ప్రతిపాదించిన పార్టీ ఒక్క టీడీపీ మాత్రమేనని చెప్పారు. ముస్లింల మనోభావలు వారి ఐక్యత కోసం టీడీపీ నిత్యం పనిచేస్తోందన్నారు. వక్ఫ్ ఆస్తులకు రక్షణ కల్పించింది టీడీపీ మాత్రమేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అరటి పంటపై నివేదిక

సీకేదిన్నె, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలో దెబ్బతిన్న అరటి పంటపై నివేదిక తయారు చేస్తున్నామని ఉద్యాన శాఖ అధికారి జ్యోతిర్మయి తెలిపారు. శుక్రవారం బుగ్గలపల్లి, నాగిరెడ్డిపల్లె తదితర గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా గాలివానకు పడిపోయిన అరటిని పరిశీలించారు. దాదాపు ఆరు ఎకరాలకు పైగా అరటి పంట దెబ్బతిన్నట్లు ప్రాథమికంగా అంచనావేశామన్నారు. రైతుకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. వీఆర్వో లక్ష్మికాంతమ్మ, వీహెచ్ఏ శిల్ప పాల్గొన్నారు.

## మోడల్ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి

కడప రూరల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : భారత న్యాయవాదుల సంఘం(ఐఏఎల్) ఆధ్వర్యంలో శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటలకు కడప బార్ అసోసియేషన్‌లో నిర్వహించే జూనియర్ సివిల్ జడ్జి మోడల్ పరీక్షను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కడప బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం బార్‌అసోసియేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఐఏఎల్ నాయకులు సి. సుబ్రమణ్యం, టీ. ఈశ్వర్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రవదనలతో కలిసి ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 16న జూనియర్ సివిల్ జడ్జి పరీక్షలు జరగనున్నాయని.. ఇందుకు ముందుగా ఐఏఎల్ ఆధ్వర్యంలో జరగబోతున్న మోడల్ పరీక్ష ఉపయోగకరంగా ఉంటుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు శనివారం ఉదయం 10-15 నిమిషాలకు పరీక్ష హాలు వద్దకు చేరుకోవాలన్నారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉమాదేవి, ట్రేజరర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్నా నదిపై వంతెన నిర్మాణానికి మోక్షం

- తాడిపత్రి నుంచి కొండాపురం వరకు రాకపోకలకు తొలగిన అడ్డంకి
- రూ.34 నుంచి రూ.62 కోట్లకు అంచనాలు పెంచి మంజూరు


కలికిరి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): అనంతపురం జిల్లా తాడిపత్రి మండలం బొందలదిన్నె నుంచి కడప జిల్లా కొండాపురం మండలం సిరిగేపల్లె (సంకేపల్లె, ఎస్.కొత్తపల్లె మీదుగా) వరకు ఉన్న రహదారిని బొందలదిన్నె వద్ద జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 67)కి కలుపుతూ పెన్నా నదిపై వంతెన నిర్మాణం పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఈ వంతెన నిర్మాణానికి రూ.34 కోట్లు నిధులు మంజూరు చేసింది. అప్పట్లో ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు ఈ వంతెన కోసం నిధులు మంజూరు చేసింది. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో ఈ వంతెన నిర్మాణం పని మూలన పడింది. తాజాగా కూటమి ప్రభుత్వం రహదారుల నిర్మాణాలకు ప్రాధాన్యం ఇస్తుండటంతో పెరిగిన ధరలతోపాటు పెన్నానది అంతర్భాగంలో గడికోట రిజర్వాయరు బ్యాక్ వాటర్ నిల్వలను పరిగణనలోకి తీసుకుని కొత్త అంచనాలు రూపొందించారు. దీంతో రూ.34 కోట్ల నుంచి 62 కోట్లకు వ్యయం పెరిగింది. ఈ మేరకు పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం కొత్త అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేసింది. పరిశీలించిన ప్రభుత్వం వంతెన నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నిధుల విడుదలకు ఆర్థిక శాఖ ఆమోదం కూడా లభించింది. ఫలితంగా పెన్నా నదిపై 67వ నంబరు జాతీయ రహదారికి పెన్నా నదిపై బొందలపల్లె వద్ద వంతెన నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.

## కీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ధి

- కేసు నమోదు చేసిన పోలీసులు

బద్వేలుటౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థినులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన అసభ్యంగా ప్రవర్తించడంతో దేహశుద్ధి చేశారు. ఈ సంఘటన బద్వేలు పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బద్వేలు పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో కంప్యూటర్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న పెంచలయ్య 6వ తరగతి చదివే విద్యార్థినుల పట్ల విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ... ఈ విషయాలను ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ బెదిరించేవాడు. దీంతో విద్యార్థినులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక మనోవేదనకు గురయ్యేవారు. అయితే ఆ కీచక ఉపాధ్యాయుడు వికృత చేష్టలు శృతిమించి పోవడంతో ఓ విద్యార్థిని ఏడుస్తూ ఉండటంతో తల్లిదండ్రులు గమనించి.. ఏమి జరిగిందో చెప్పమని అడగటంతో విషయం బయట పడింది. శుక్రవారం ఉదయం తల్లిదండ్రులు, బంధువులు ఆ పాఠశాల వద్దకు చేరుకొని ఆ కీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కీచక ఉపాధ్యాయుడు పెంచలయ్యను అదుపులోకి తీసుకొని తల్లిదండ్రుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.





**దస్తావేజు పోయినవి**

తొగట ఇట్టి సంజన్న తండ్రి నీలకంఠం, డి.నెం 3/744, సాయినగర్, వైఎంఆర్ కాలనీ, ప్రొద్దుటూరు మండలం, కడపజిల్లా, A.P. నివాసం... గుంటూరు జిల్లా పెదకాకాని మండలం, అగతవరప్పాడు గ్రామ పంచాయితి పరిధిలో ఖాళీస్థలం 2641/1993 ఒరిజినల్ దస్తావేజు ప్రొద్దుటూరు టౌన్ SBI మెయిన్ దగ్గరలో దస్తావేజుతో వున్న బ్యాగు పోయినది. దొరికిన వారు తెచ్చివ్వగలరు. సెల్ : 93466 49218

Ajc-233757

**LOSS OF PASSPORT**

I, SYED NISAR S/O SYED BASHA, R/o. D.No. 1/188, Muslim Street, Mundlapalle, Chennur, Kadapa, YSR District, A.P.516162, have lost my Passport bearing No.T8791078. Issued on. 30.09.2019 and Date of Expiry. 29.09.2029, while I was travelling from Mundlapalli to Chennur in my bike. If anybody found please contact above address.

AJC-233674

**WANTED**

★ శివకార్తికేయ హోంకేర్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని / పిల్లలను చూసుకొనుటకు ఇంటి పని / వంట పనిచేయుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph.: 99120 11499, 99120 11899. AJH-003137

**యూనిట్ కార్యాలయం**

9985411183
9985411189

**బంగారం కొనబడును**

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర॥ 7382114647

AJA- 227111

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

**బహిరంగ ప్రకటన**

ICICI Bank
ICICI బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : ల్యాండ్ మార్క్, రేస్ కోర్స్ సర్కిల్, వడోదర - 390 007.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆవశ్యక ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో ఏప్రిల్ 16 2025న, తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.in లో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇవ్వబడిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

| రుణ ఖాతా సం. | ఖాతాదారు పేరు |
|---|---|
| శాఖ పేరు: కర్నూలు | |
| 027962019487 | ఎ చంద్ర శేఖర్ |
| శాఖ పేరు: హిందూపురం | |
| 067262006589 | అక్తర్ అన్సారి |
| శాఖ పేరు: నంద్యాల | |
| 068862004972 | పల్లపు మనోహర్ |
| శాఖ పేరు: కనిగిరి | |
| 069862017816 | మోతుకూరి కృష్ణ |
| శాఖ పేరు: విశాఖపట్నం- హెచ్‌పీసీఎల్ | |
| 126962002875 | దినేష్ కుమార్ గుర్జార్ |
| శాఖ పేరు: పోరంకి | |
| 236862001951 | ఉయ్యూరి విక్టర్ |
| శాఖ పేరు: విశాఖపట్నం-అక్కయ్యపాలెం | |
| 241162001214 | రాజేశ్వరరావు బల్లా |
| శాఖ పేరు: నెల్లూరు -వేదాయపాలెం | |
| 250362002613 | చలమల వినోద్ కుమార్ రెడ్డి |
| 250362002707 | చలమల వినోద్ కుమార్ రెడ్డి |
| 250362002709 | చలమల వినోద్ కుమార్ రెడ్డి |
| 250362002810 | చలమల వినోద్ కుమార్ రెడ్డి |
| శాఖ పేరు: తెనాలి | |
| 253162006827 | సంబారు వీవీఎంటి నాగ ఫణీంద్ర |
| శాఖ పేరు: [illegible] | |
| 285362000584 | [illegible] |
| శాఖ పేరు: [illegible] | |
| 307262002722 | [illegible] |
| శాఖ పేరు: జంగమేశ్వరపురం | |
| 307362001310 | మండలపు నరసింహారావు |
| 307362001376 | మండలపు నరసింహారావు |
| 307362001967 | మండలపు నరసింహారావు |
| శాఖ పేరు: వెలమనేరు-ఆంధ్రప్రదేశ్ | |
| 363162002408 | [illegible] సురేష్ |
| 363162002423 | [illegible] సురేష్ |
| శాఖ పేరు: [illegible] | |
| 375662002365 | ఎం [illegible] |
| శాఖ పేరు: పుయ్యూరు-ఆంధ్రప్రదేశ్ | |
| 376962002424 | ఇందుపల్లి లిఖిత చంద్రిక |
| శాఖ పేరు: గుంటూరు | |
| 630762031656 | బ్రహ్మయ్య కర్నాటి |
| శాఖ పేరు: నెల్లూరు | |
| 631062022423 | షేక్ యాస్మిన్ బాబు |
| 631062022535 | షేక్ యాస్మిన్ బాబు |
| 631062022604 | షేక్ యాస్మిన్ బాబు |
| శాఖ పేరు: ఏలూరు | |
| 631362011494 | పూసల సాయిప్రసన్న |
| శాఖ పేరు: కర్నూలు- సి క్యాంప్ | |
| 756762001649 | షేక్ అబ్దుర్ రెహమాన్ |
| 756762002166 | షేక్ అబ్దుర్ రెహమాన్ |
| శాఖ పేరు: విశాఖపట్నం- సీతా నగర్ | |
| 789462000204 | రేఖ తులసీరావు |
| శాఖ పేరు: బెంగళూరు-సుల్తాన్‌పూర్ పెల్లి | |
| 194962000685 | నాగిరెడ్డి రాజశేఖర రెడ్డి |
| శాఖ పేరు: హైదరాబాద్- శివం రోడ్ | |
| 236262001720 | గరిగిపాటి ఫణి ప్రసన్న |
| శాఖ పేరు: హైదరాబాద్ బంజారాహిల్స్ 14 | |
| 236562002510 | బోడిరెడ్డి నాగిరెడ్డి |
| శాఖ పేరు: కోదాడ, తెలంగాణ | |
| 363362004881 | మునగాటి నరసింహారావు |
| శాఖ పేరు: హైదరాబాద్-విద్య నగర్ | |
| 568462000074 | గరిగిపాటి ఫణి ప్రసన్న |
| శాఖ పేరు: హైదరాబాద్- కూకట్‌పల్లి | |
| 631262037019 | అలవాల దినేష్ రెడ్డి |
| శాఖ పేరు: హైదరాబాద్- ఐడీపీఎల్ బొల్లారం రోడ్ | |
| 720462000870 | అల్లెడ మధుబాబు |

తేది: 05.04.2025
ప్రదేశం: చిత్తూరు, గుంటూరు, అన్నమయ్య, కాకినాడ, ఏలూరు, కృష్ణా, కర్నూలు, నంద్యాల, పల్నాడు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్యసాయి, విశాఖపట్నం, అనంతపురం, తూర్పు గోదావరి, కోదాడ, శ్రీకాకుళం

సం/- అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరపున

## ఇంటిపై దాడి - కేసు నమోదు

నందలూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నల్లతిమ్మాయగారిపల్లె గ్రామంలో కుమారి లక్షుమ్మ ఇంటిపై మీనిగ నాగూరు, మరికొందరు దాడి చేసినట్లు బాధితురాలు లక్షుమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్ఐ మోసెస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ కుమారి లక్షుమ్మ గురువారం తన పొలంలో పనిచేసుకుంటూ ఉండగా మీనిగ నాగూరు వచ్చి చెట్లను కొడుతుండగా నా పొలంలోని చెట్లను ఎందుకు కొడుతున్నావని అడిగినందుకు దుర్భాషలాడాడని, అనంతరం లక్షుమ్మ ఇంటికి వెళ్లగా మీనిగ నాగూరు అతని భార్య చెన్నమ్మ మరికొందరు ఇంటివద్దకు వచ్చి కర్రలు, కత్తులతో దాడి చేసినట్లు ఫిర్యాదు చేశారన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

## వేడుకగా మహాపూర్ణాహుతి



మహాపూర్ణాహుతి నిర్వహిస్తున్న భక్తులు

రాజంపేట టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : పదకవితా పితామహుడు అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక గ్రామంలోని కోదండరామ స్వామి ఆలయంలో జరగనున్న మహాసంప్రోక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహాపూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ నిర్మాణ కర్త జవ్వాజి అదృష్టదీపుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు జవ్వాజి సుదర్శన్, మోహన్‌రావు, సుబ్రమణ్యంలతో పాటు తాళ్లపాక గ్రామ పెద్దలు, గ్రామస్థులు, మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వైద్య పరీక్షలకు తిరుపతికి వెళ్లిన బాధితులు



తిరుపతికి బయలుదేరుతున్న దృశ్యం

రాజంపేట, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కంటి వైద్య పరీక్షలు నిర్వహించడానికి బాధితులను తిరుపతికి తీసుకెళ్లారు. తిరుపతిలోని వాసన్ ఐకేర్ సెంటర్‌లో 18 మంది వ్యాధిగ్రస్తులను గుర్తించి శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ బస్సులో తిరుపతికి తీసుకెళ్లారు. వీరికి కంటి ఆపరేషన్లు నిర్వహించి ఉచితంగా వైద్యసేవలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో కొండూరు శరత్‌కుమార్‌రాజు, అంజన్‌రాజు, శివరామరాజు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని దూడ మృతి

రైల్వేకోడూరు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): కడప నుంచి తిరుపతికి వెళుతున్న ఆర్టీసీ బస్సు శుక్రవారం దూడను ఢీ కొట్టడంతో అది అక్కడికి అక్కడే మృతి చెందింది. దూడ యజమాని పోలీసులకు సమాచారం అందించడంతో బస్సును పోలీస్‌స్టేషన్‌కు తీసుకు వచ్చారు. అయితే బస్సులో ప్రయాణికులు ఉండడంతో వారిని తిరుపతిలో దింపి రావాలని ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లను పోలీసులు ఆదేశించారు.

## హైస్కూల్లో సైకిల్‌స్టాండ్ నిర్మాణానికి రూ.లక్ష విరాళం

పెనగలూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రమైన పెనగలూరు ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి పేట బాదుషా సాహెబ్ సైకిల్‌స్టాండ్ నిర్మాణానికి రూ.లక్ష విరాళాన్ని చెక్కు ద్వారా సీఆర్‌పీ బాదుషా ద్వారా శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాలలో ఎస్ఎస్ఎల్‌సీ చివరి బ్యాచ్ 19969లో చదువుకుని అటవీశాఖలో ఫారెస్ట్ కన్జర్వేటివ్‌గా విధులు నిర్వహించి విరామ సమయంలో కూడా తమ తల్లిదండ్రులు మస్తాన్‌బీ, హుస్సేన్‌సాహెబ్‌ల జ్ఞాపకార్థంగా విద్యార్థుల కోసం ఇటువంటి కార్యక్రమం చేపట్టడం ఆయన సహృదయానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ బాదుషా, ఉపాధ్యాయులు బి.ఎల్లయ్య, బీవీ రాఘవరెడ్డి, రవి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆహ్లాదానికి ఆ పార్క్ దూరం

● ఎడారిని తలపించేలా మున్సిపల్ పార్క్ ● ఎండుతున్న మొక్కలు, చెట్లు ● కనిపించని పచ్చదనం




రాజంపేట టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఆహ్లాదం, ఆనందం, ప్రశాంతత కోసం జనం పార్క్‌కు వెళ్లి సేద తీరుతారు. రాజంపేట పట్టణవాసులకు నూనెవారిపల్లె రోడ్డులో ఒకటిన్నర ఎకరాలో ఒక పార్కును ఏర్పాటు చేశారు. కానీ మున్సిపల్ అధికారులు ఆ పార్కును టెండర్ల ద్వారా నిర్వహణ బాధ్యతలను అప్పగించారే తప్ప పర్యవేక్షణను పూర్తిగా గాలికొదిలేశారనే చెప్పాలి. ఆ వివరాలు ఇవీ... రాజంపేట పట్టణంలోని పార్క్ అంటే ఇలాగే ఉంటుందనే అర్థం వచ్చేలా మున్సిపల్ అధికారుల తీరు ఉంది. టెండరు ద్వారా మున్సిపాలిటీకి ఆదాయం చూసుకుంటున్నారే తప్ప పార్క్ నిర్వహణ ఎలా ఉందన్న మాట అసలే లేదు. పార్కులో పచ్చగా ఉండాల్సిన చెట్లు, మొక్కలు, నీరు సరిగా పట్టకపోవడంతో ఎండిపోయాయి. పార్కులో ఎటు చూసినా ఎండిపోయిన మొక్కలు, చెట్లే కనపడుతాయి. పార్క్ అంతా ఆకులు, చెత్తాచెదారంతో నిండిపోయినా వాటిని శుభ్రపరిచేవారు కరువయ్యారు. దీంతో పట్టణ ప్రజలు అటువైపు పోవాలనే ఆసక్తి చూపడంలేదు. పిల్లలు ఆడుకునే ఉయ్యాల, స్కేటింగ్ పలు ఆట వస్తువులు సైతం విరిగి పక్కనపడి ఉన్నా పట్టించుకునే నాథుడే లేరు.

### గుంతలు, బురదతో పార్క్

మున్సిపల్ పార్కు దుస్థితికి అన్నమయ్య వాటర్ స్కీం ప్రధాన కారణం. పార్కులో నుంచి మంచినీటి పైపులైను పోతుండటంతో పైపులు పదే పదే లీకేజీ అవుతున్నాయి. దీంతో నిత్యం గుంతలు, బురదతో నడవడానికి ఇబ్బందికరంగా తయారవుతోంది. తెల్లవారుజామున వాకింగ్, వ్యాయామాలు చేసేవారికి ఆటంకంగా తయారైంది.

### పార్కుకు వెళ్లేవారే లేరు

పట్టణ ప్రజలు 5 రూపాయలు చెల్లించి పార్కులోకి వెళ్లాల్సి ఉంది. కానీ అక్కడ ఏముంది. సేద తీరేందుకు ఒక పచ్చని చెట్టు లేదు, సరైన వసతులు లేవని సమీపాన ఉన్న బోయనపల్లె థీమ్‌పార్కు, రైల్వేప్లాట్ ఫారం, కాలేజీ గ్రౌండ్ వైపు ప్రత్యామ్నాయాలను వెతుక్కుంటున్నారు. ఈ పార్క్ మున్సిపాలిటీకి వెనుకవైపునే ఉన్నప్పటికీ ఎలాంటి పర్యవేక్షణ లేకపోవడంతో పార్క్‌కు వచ్చే వారు కరువయ్యారు.



పార్కులో ఎండిపోయిన చెట్లు



వాటర్‌స్కీం లీకేజీ కోసం తవ్విన గుంత



దెబ్బతిన్న ఆట వస్తువులు

## సిద్దవటం ఎస్ఐగా రఫి



సిద్దవటం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): సిద్దవటం పోలీసుస్టేషన్ ఎస్ఐగా మహ్మద్ రఫి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇదివరకు ఉన్న ఎస్ఐ చిరంజీవి గత యేడాది డిసెంబరులో అన్నమయ్య జిల్లా క్రైం బ్రాంచ్ ఎస్ఐగా బదిలీపై వెళ్లారు. సుమారు నాలుగు నెలలుగా ఎస్ఐ లేక ఇన్‌చార్జిగా ఒంటిమిట్ట ఎస్ఐ శివప్రసాద్ కొనసాగారు. కర్నూలు రేంజ్ డీఐజీ ఉత్తర్వుల మేరకు సిద్దవటం ఎస్ఐగా శుక్రవారం ప్రొద్దుటూరు రూరల్ స్టేషన్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న మహ్మద్‌రఫిని నియమించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. గ్రామా ల్లో ప్రశాంత వాతావరణం ఉండాలని, గొడవలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# సృజనాత్మకతను వెలికితీయాలి

● అన్నమాచార్య విశ్వవిద్యాలయ చాన్సలర్ చొప్పా గంగిరెడ్డి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న చొప్పా గంగిరెడ్డి తదితరులు

రాజంపేట, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ప్రతివ్యక్తిలో ఏదోక సృజనాత్మకత దాగి ఉంటుందని, దాన్ని గుర్తించి వెలికి తీసినప్పుడే వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నమాచార్య యూనివర్సిటీ చాన్సలర్ డాక్టర్ చొప్పా గంగిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో నాలుగో సంవత్సరం బీఫార్మసీ పూర్తి చేసిన విద్యార్థులకు ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విశ్వవిద్యాలయంలో ఎన్నో ఉన్నత చదువులు చదివి ఎన్నో దేశాల్లో ఉన్నత సేవలందిస్తుండడం గర్వకారణమన్నారు.అన్నమాచార్య విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ సాయిబాబారెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపాల్ స్వర్ణలత మాట్లాడుతూ బీఫార్మసీ చదువుతుండగానే క్యాంపస్ ఉద్యోగాలు సాధించిన వారు అభినందనీయులన్నారు.

# రాస్తారోకో, ధర్నాలు నిషేధం : ఎస్ఐ

పుల్లంపేట, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి):వక్ఫ్‌బోర్డు సంబంధించిన బిల్లు పార్లమెంట్‌లో ఉన్నందున దానికి సంబంధించి ఎటువంటి ధర్నాలు, రాస్తారోకోలు, బంద్‌లు నిషేధమని పుల్లంపేట ఎస్ఐ మోహన్‌కుమార్‌గౌడ్ తెలిపారు. శుక్రవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో ముస్లిం మత పెద్దలు, నాయకులు, ముస్లిం సోదరులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 యాక్టు అమలులో ఉన్నందున అందరూ శాంతియుతంగా ఉండాలని సూచించారు. పోలీసులు అనుమతులు లేకుండా కార్యక్రమాలు చేపట్టరాదన్నారు.



ముస్లింలతో మాట్లాడుతున్న ఎస్ఐ మోహన్‌కుమార్‌గౌడ్

### నిరసనలకు అనుమతులు తప్పనిసరి

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ముస్లింలు నిరసనలు నిర్వహిం చేటప్పుడు పోలీసులు అనమతులు తప్పనిసరి తీసు కోవాలని రైల్వేకోడూరు ఎస్ఐ నవీన్ బాబు. శుక్రవారం రైల్వేకోడూరు పోలీస్‌స్టేషన్‌లో ముస్లింలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ సవరణ బిల్లుపై నిరసనలకు దూరంగా ఉండాలని తెలిపారు. టీడీపీ సీనియర్ నాయకులు పటాన్ మౌలా(అల్లబకాష్) జామీ య మసీద్ కమిటీ అధ్యక్షుడు ముజీబ్, నజీర్, సాజీద్, వై.ఎస్.కరీముల్లా, మస్తాన్, మదార్ సాబ్ సీనియర్ నాయకులు వై.ఎస్. అన్వర్ భాష తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ నవీన్ బాబు

## శ్రీరామనవమికి ముస్తాబైన రామాలయాలు



విద్యుద్దీపాలంకరణలో గాలివీడులోని నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న కోదండ రామాలయం

గాలివీడు, ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా వాడవాడలా వేడుకలకు రామాలయాలు ముస్తాబవుతున్నాయి. మండల కేంద్రంలోని గేటు నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న కోదండ రామాలయం ఉత్సవాలకు ఆలయ కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఉత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద చలువ పందిళ్లు, తాగునీటి వసతి, అన్నప్రసాదాల వితరణ ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. విద్యుత్ దీపాలతో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి దర్శనానికి ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఆలయ పండితులచే నిర్వహించబడే సీతారాముల కల్యాణం సందర్భంగా ఉత్సవానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారని భావిస్తున్నట్లు తెలిపారు. బెల్లం, మిరియాలు కలిపి తయారు చేసే పానకం చాలా మందికి ప్రీతిపాత్రమైనందున పానకం, వడపప్పు భక్తులకు అందుబాటులో ఉంచుతామన్నారు.

## ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన అవసరం

● రాయచోటి సీనియర్ సివిల్ జడ్జి ప్రసూన



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ప్రసూన

రాయచోటిటౌన్, ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరికీ చట్టాలపై అవగాహన అవసరమని రాయచోటి కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఈ.ప్రసూన పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని డైట్ కళాశాలలో చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ చట్టాలు అంటే సమాజంలో ప్రతి ఒక్కరూ పాటించాల్సిన ని యమ, నిబంధనలు అన్నారు. ఇవి ప్రభుత్వాల ద్వారా రూపొందించబడ్డాయ ని, ప్రజల సంక్షేమానికి అమలులో ఉంటాయన్నారు.చట్టాన్ని ఉల్లంఘిస్తే శిక్షలు తప్పవన్నారు. ఈ చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం డైట్ కళాశాల ప్రినిపాల్ అజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో జరిగే అన్యాయాన్ని ఎదుర్కొనడానికి ప్రతి ఒక్కరూ తమ హక్కులపై అవగాహన అవసరమన్నారు. అలాగే అమ్మాయిలకు భద్రత కల్పించి చట్టాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.

## అన్నమయ్య జిల్లాలో 'జలజీవన్ మిషన్' ఏర్పాటు చేయాలని వినతి

● పురందేశ్వరితో కలిసి ఢిల్లీలో మంత్రితో చర్చలు

రాజంపేట, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): కరువు పీడిత ప్రాంతమైన అన్నమయ్య జిల్లాలో జలజీవన్ మిషన్ పథకాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కు బీజేపీ అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఢిల్లీలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరితో కలిసి కేంద్ర మంత్రి చాంబర్‌కు వెళ్లి వినతిపత్రం అందజేశారు. జిల్లాలో 200 నుంచి 400 మి.మీ వర్షపాతం కూడా నమోదు కావడంలేదని, దీనివల్ల వేసవిలో తీవ్ర తాగునీటి కొరత ఏర్పడిందన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్నారు. అన్నమయ్య జిల్లాకు జేజేఎం పథకం కింద ప్రత్యేక నిధులు ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. మంత్రి స్పందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆమోదంతో వెంటనే నిధులు మంజూరు చేసి అన్నమయ్య జిల్లాలో తాగునీటి సమస్యలేకుండా జేజేఎం పథకాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చినట్లు సాయిలోకేశ్ తెలిపారు.

## అక్రమ కలప తరలింపు తగదు : డీఎఫ్‌వో

ఓబులవారిపల్లె, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముక్కావారిపల్లె పరిధిలో ఉన్న పొలాల్లో అనుమతులు లేకుండా కలపను నరికి తరలిస్తున్నారని సమాచారం అందడంతో పరిశీలించిన సబ్‌డివిజన్ ఫారెస్ట్ అధికారి సుబ్బరాజు ఈ సందర్భంగా ఆయన ముక్కావారిపల్లెలోని భూమికి సంబంధించిన రికార్డులను పరిశీలించి విచారణ చేయడం జరిగింది. అక్రమ నరికివేత తరలింపు చేయడం ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాల్టా నిబంధనల మేరకు నేరమని తెలిపారు. ఉన్నతాధికారుల సూచన మేరకు చిట్వేలిశాఖ అటవీ సిబ్బందితో కలిసి పరిశీలించడం జరిగిందని తెలిపారు.

## ఇంటర్ క్లాసులు ప్రారంభం - ఫస్టియర్ బ్రిడ్జి క్లాసులు

నందలూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏప్రిల్ 1 నుంచి సెకండియర్ విద్యాసంవత్సరం ప్రారంభమైందని ప్రిన్సిపాల్ శ్రీదేవి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులకు మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్‌కు సంబంధించిన అడ్మిషన్ ఏప్రిల్ 7 నుంచి ప్రారంభమవుతాయని, ప్రస్తుతం బ్రిడ్జి క్లాసులు నిర్వహిస్తున్నామన్నారు. కళాశాల సమయం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు అన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలి

ఓబులవారిపల్లె, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని మండల విద్యాశాఖాధికారులు జి.చక్రధర్‌రాజు, జె.రెడ్డయ్య అన్నారు. వారు శుక్రవారం గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పి.సుబ్రమణ్యం, డి.విజయబాబు, శశిధర్‌రెడ్డి, భాస్కర్, పిఆర్‌పీఎం హరిప్రసాద్, ఎంఐఎస్‌పి శంకరయ్య పాల్గొన్నారు.

## బైక్ నడిపిన మైనర్ల తల్లిదండ్రులపై కేసు నమోదు

రైల్వేకోడూరు రూరల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ప్రధాన రహదారిపై బైక్ నడుపుతున్న ఇద్దరు మైనర్లను ఆదుపులోకి తీసుకుని వారి తల్లిదండ్రులపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నవీన్ బాబు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన వాహనాల చట్టాలపై తల్లిదండ్రులకు అవగాహన ఉండాలని తెలిపారు. మైనర్లకు బైక్ ఇస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం తల్లిదండ్రులకు పోలీస్‌స్టేషన్‌లో కౌన్సెలింగ్ నిర్వహించారు. మైనర్లు బైక్ నడిపితే జరిమానతో పాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు.

## యల్లమ్మ తల్లి సేవలో ఎమ్మెల్యే శ్రీధర్



అమ్మవారి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

ఓబులవారిపల్లె, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ శుక్రవారం మంగళంపల్లెలోని యల్లమ్మ తల్లి సేవలో తరించారు. ఆ గ్రామప్రజల ఆహ్వానం మేరకు ఎల్లమ్మ తల్లి ఆలయ ధ్వజస్తంభ మహోత్సవానికి ఆయన విచ్చేశారు. అనంతరం నియోజకవర్గ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి భార్య ముక్కా వరలక్ష్మీతో కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ సేవలను ఆదర్శంగా తీసుకోవాలి



మాట్లాడుతున్న డాక్టర్ డేవిడ్ సుకుమార్

రాయచోటిటౌన్, ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటిటౌన్ సేవలను ఆదర్శంగా తీసుకోవాలని రాయచోటి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డేవిడ్ సుకుమార్ పేర్కొన్నారు. శుక్రవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ రాయచోటిటౌన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ హాస్పిటల్ ఎండీ డాక్టర్ హెచ్. ఉషారాణి ఆర్థిక సహాయంతో రాయచోటి ప్రభుత్వాస్పత్రి లో రోగులకు 30 దుప్పట్లను అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు శివారెడ్డి, జీయంటీ కోఆర్డినేటర్ పీఎస్ హరినాథరెడ్డి, జోన్ చైర్మన్ షేక్ మహమ్మద్, డిస్ట్రిక్ట్ చైర్మన్ హరీశ్‌చంద్ర, కార్యదర్శి ఇందాద్ అహమ్మద్, డాక్టర్ మహేశ్వర్‌రాజు పాల్గొన్నారు.


## నార్మల్ డెలివరీనే శ్రేయస్కరం



మాట్లాడుతున్న డాక్టర్ బ్రహ్మకుమారి

రైల్వేకోడూరు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): నార్మల్ డెలివరీనే శ్రేయస్కరమని ప్రభుత్వ ఆస్పత్రి ప్రధాన వైద్యురాలు బ్రహ్మకుమారి తెలిపారు. శుక్రవారం రైల్వేకోడూరు ప్రభుత్వ ఆస్పత్రిలో గర్భిణులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నార్మల్ డెలవరీ జరిగితే తొందరగా రికవరీ ఉంటుందన్నారు. డెలివరీ అయిన మరుసటి రోజే ఇంటికి వెళ్లిపోవచ్చునన్నారు. సిజేరియన్ అయితే పది రోజుల పాటు ఆసుపత్రిలోనే ఉండాలన్నారు. నార్మల్ డెలివరీకే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

## ఉద్యాన వర్సిటీ ఉద్యోగుల సంక్షేమ సంఘ ఎన్నికలు ఏకగ్రీవం



చంద్రశేఖర్, వెంకటేశ్వరరావు

రైల్వేకోడూరు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): వెంకటరామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యోగుల (బోధనేతర) సంక్షేమ సంఘం ఎన్నికలు గురువారం నిర్వహించారు. ఈ ఎన్నికలు ఎకగ్రీవమయ్యాయని సంఘం నేతలు తెలిపారు. రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట ఉద్యాన కళాశాలకు చెందిన ఎం.చంద్రశేఖర్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారన్నారు. ఉపాధ్యక్షుడిగా శోడిశెట్టి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా ఎస్.శివశంకర్, సంయుక్త కార్యదర్శిగా మల్లికార్జునరావు, కోశాధికారిగా నిరీక్షణ్‌రాజు ఎన్నికయ్యారు. వీరు ఉద్యాన వర్సిటీ వీసీ గోపాల్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఉపాధి పనుల తనిఖీ

రామాపురం, ఏప్రిల్4(ఆంధ్రజ్యోతి): పెద్దచెరువులో చేపట్టిన ఉపాధి హామీ పనులను శుక్రవారం ఏపీవో పెంచలయ్య తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ చిట్లూరు గ్రామంలో 250 మందికిపైగా ఉపాధి హామీ పనులు చేస్తున్నారన్నారు.

## సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ

పెనగలూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జడవారిపల్లె దళితవాడ గ్రామంలో శుక్రవారం రామాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వాములు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ నాయకురాలు ముక్కా వరలక్ష్మీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముక్కా సాయివిశాల్ రెడ్డి, బత్తిన వేణుగోపాల్‌రెడ్డి, డీసీసీబీ మాజీ డైరెక్టర్ లేబాక శ్రీనివాసులరెడ్డి, కొప్పోలు విజయభాస్కర్‌రెడ్డి, పాల్‌రెడ్డి, రెడ్డయ్యరెడ్డి, అమీరుల్లా, మాజీ సర్పంచ్‌లు ఆరిఫ్ పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

● బాలల సంరక్షణ జిల్లా అధికారిణి రామలక్ష్మి హెచ్చరిక



బయనపల్లెలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న జిల్లా అధికారిణి రామలక్ష్మి

రైల్వేకోడూరు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, కాదని నిర్వహిస్తే జైలుకు తప్పదని జిల్లా బాలల సంరక్షణ అధికారిణి రామలక్ష్మి తెలిపారు. శుక్రవారం రైల్వేకోడూరు మండలంలోని బయనపల్లెలో కమిటీలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులకు సరియైన అవగాహన లేక పోవడంతో బాల్య వివాహాలకు పాల్పడుతున్నారన్నారు. బాల్య వివాహాలు చేసిన వారికి రెండు సంవత్సరాల వరకు జైలు, రూ.1లక్ష జరిమానా విధిస్తారన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కమిటీలు గ్రామాల్లో వేస్తున్నామని తెలిపారు. ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్లిళ్ల చేయడం దారుణమని తెలిపారు. ఆడ పిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తర్వాతే పెళ్లిళ్ల చేయాలన్నా రు. బాల్య వివాహాలను చేస్తే మాత్రం కేసులు న మోదు చేస్తారన్నారు. సెల్‌ఫోన్ వాడడం వల్ల పిల్లలకు కలిగే దుష్ఫలితాలను ప్రజలకు వివరించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే 1098 హెల్ప్‌లైన్ నెంబరు కు ఫోన్ చేయవచ్చునని తెలిపారు. దీని గురించి కూడా ప్రజలకు వివరించారు. ఆడపిల్లలు, మగ పిల్లలను లింగ వివక్ష లేకుండా సమానంగా పెంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరు సీఐడీఎస్ ఏసీడీపీవో సరళాదేవి, సూపర్‌వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




ఆంధ్రజ్యోతి పాఠకులకు గమనిక

ఆంధ్రజ్యోతి కొత్త చందాదారులుగా చేరదలచుకున్న వారు, పేపరు పంపిణీ విషయంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.

రాజంపేట - A.C.O.: 99854 11312 | రాయచోటి - A.C.O. : 63006 38887 | రాయచోటి - S.R.: 99858 65573 | రైల్వేకోడూరు - S.R.: 98854 12462 | D.C.M. : 99854 11184

# చెక్క భజన @ పుల్లయ్య

- ప్రముఖుల చేత ప్రశంసలు, అవార్డులు
- 10 వేల మందికి పైగా శిష్యులు
- విదేశాలలో సైతం ప్రదర్శనలు



కులుకు భజనలో శిష్యులకు శిక్షణ ఇస్తున్న దృశ్యం



జడకోపు నేర్పిస్తున్న పుల్లయ్య

బద్వేలు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): రాయలసీమలోని గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే ఎంతో ప్రజాదరణ పొందుతున్న చెక్కభజన కళారూపానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడంలో చెక్కభజన గురువు ఎస్.పుల్లయ్య విశేష కృషి చేస్తున్నారు. కడప జిల్లాలోని వందలాది గ్రామాలలో భజన గురువుగా సేవలందిస్తున్న పుల్లయ్య బ్రహ్మంగారిమఠం మండలంలోని ఓబయ్య, పుల్లమ్మలకు జన్మించారు. ఈయన చిన్నతనం నుంచే భక్తి పాటలు, దరువులు శాస్త్రీయంగా నేర్చుకున్నారు. చెక్కభజన, కోలాటం, జడకోపు కళారూపాలలో ఆసక్తి పెంచుకున్నారు. ప్రకాశం జిల్లా నరప గ్రామానికి చెందిన భజన సుబ్బయ్య దగ్గర శిష్యరికం పొందారు. అనేక మంది కళాకారులకు పుల్లయ్య శిక్షణ ఇచ్చారు. వారి శిష్యులే తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో వివిధ గ్రామాలలో ప్రదర్శనలు ఇస్తున్నారు. ఇప్పటివరకు పుల్లయ్య 10 వేలమంది కళాకారులకు శిక్షణ ఇచ్చారు. ఈయన శిష్యులే సుమారు 200 మంది గురువులుగా ఎదిగారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోనే గాక ఇతర రాష్ట్రాలైన హిమాచల్‌ప్రదేశ్, హర్యానా, ఢిల్లీ, బీహార్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి, ఇటలీ, స్విట్జర్లాండ్ దేశాలలో కూడా సుమారు 5 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చారు. విదేశాలలో కూడా ప్రదర్శనలిచ్చి మంచి పేరు ప్రఖ్యాతులు గడించారు. గురువులుగా ఎదిగి చెక్కభజన కళారూపాన్ని ముందుతరాలలోకి తీసుకెళుతున్నారు. రామాయణం, భారతం, భాగవతం కథలను, భక్తిగీతాలను, జానపద గేయాలను మేళవించి చెక్క భజన కులుకు భజనగా రూపాంతరం చెందడంతో పుల్లయ్య ఆద్యుడుగా చెప్పుకుంటున్నారు. 200 పాటలను 20 క్యాసెట్లుగా పుల్లయ్య రూపొందించారు. పుల్లయ్య ప్రతిభను గుర్తించిన అప్పటి ప్రొఫెసర్ కృష్ణారెడ్డి, యువజన సర్వీసుల డైరెక్టర్ డాక్టర్ గోవిందరెడ్డి, సీపీ బ్రౌన్ గ్రంథాలయ వ్యవస్థాపకులు జానమద్ది హనుమచ్ఛాస్త్రి, సమాచార పౌర సంబంధాల శాఖాధికారులు తనకు సలహాదారులుగా, మార్గదర్శకులుగా వ్యవహరించారని, ఈశ్వర్‌రెడ్డి సూచనలతో తన కళా నైపుణ్యం మెరుగుదిద్దుకున్నానని పుల్లయ్య చెప్పుకుంటూ ఉంటారు. రాయలసీమలో ప్రముఖ కళగా చెప్పే చెక్కభజనను శాస్త్రీయ పద్ధతులను జోడించి అడుగుల తీరును మరింత విస్తృతపరిచామని పుల్లయ్య తెలిపారు. భక్తికి, జనాదరణకు అనుగుణంగా చెక్కభజన, కులుకుభజన కళారూపాన్ని మలుచుకుంటూ వెళుతున్న పుల్లయ్య తెలుగు విశ్వవిద్యాలయం 2001లో జానపద కళావిభాగంలో ఇన్‌స్ట్రక్టర్‌గా నాలుగు నెలల పాటు సేవలందించారు. పూర్వం చెక్క భజనకు డోలు, డొలక్, హార్మోని, సంగీత వాద్యాలుగా ఉండగా ప్రస్తుతం క్లారినెట్, కీబోర్డులను ఉపయోగిస్తున్నారని, అయితే ఆహూతులను బట్టి ఏ వాయిద్యానికి ఉన్న ప్రాధాన్యత వాటికి ఉందని సంప్రదాయ వాయిద్యాల గొప్పతనం గురించి అందరికీ తెలిసిందని పుల్లయ్య అంటారు.



ఢిల్లీలో రిపబ్లిక్‌డే వేడుకల్లో ప్రదర్శన ఇస్తున్న పుల్లయ్య బృందం

## పుల్లయ్యకు అవార్డుల పంట



అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో అవార్డు అందుకుంటున్న పుల్లయ్య

చెక్కభజన, కులుకు భజనలో ప్రావీణ్యం సాధించిన పుల్లయ్యకు జాతీయ, అంతర్జాతీయ గుర్తింపుతో పాటు అనేక కళా, సాంస్కృతిక సంస్థల అవార్డులు కూడా లభించాయి. 2001 జనవరి 26న రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో అప్పటి ప్రధాని వాజ్‌పేయిని కలుసుకునే అవకాశం పుల్లయ్య బృందానికి లభించింది. చెక్కభజన కళా ప్రదర్శన పట్ల ఆసక్తి చూపిన పుల్లయ్య బృందానికి విందు ఇచ్చారు. అలాగే జనవరి 26న అప్పటి రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం సమక్షంలో ఢిల్లీలో పుల్లయ్య బృందం చెక్కభజనను ప్రదర్శించింది. తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) నిర్వహించిన తెలుగు జానపద కళోత్సవంలో తానా అధ్యక్షురాలు పద్మశ్రీ నుంచి పుల్లయ్య అవార్డు అందుకున్నారు. 1985లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నుంచి అవార్డు అందుకున్నారు. 1989లో రాష్ట్ర సమాచార శాఖ నుంచి ప్రశంసాపత్రం, 1991లో రాష్ట్ర స్థాయి యువజన అవార్డును అందుకున్నారు. 2004లో ఇటలీలో వాటికన్ నగరంలో నెలపాటు ప్రదర్శన ఇచ్చి అక్కడ ఆయన ఆశీర్వాదాన్ని అందుకున్నారు. 2009లో బి.మఠం మండలంలోని ఈశ్వరీదేవి మఠంలో 24 గంటల పాటు ప్రదర్శన ఇచ్చారు. అలాగే 2016లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ద్వారా అవార్డు అందుకున్నారు. 500 మంది కళాకారులతో కృష్ణా పురస్కారాలలో ప్రదర్శన ఇచ్చారు. రాజభవన్‌లో ప్రదర్శనలు ఇచ్చారు. 1991లో అప్పటి ముఖ్యమంత్రి జనార్ధన్‌రెడ్డితో అవార్డు పొందారు. తెలుగు విశ్వవిద్యాలయం వారిచే ఉగాది పురస్కారం, ఆంధ్రప్రదేశ్ యూత్ అవార్డు, టీటీడీ పురస్కారం కూడా లభించింది. ఇలాంటి అనేక అవార్డులు, రివార్డులు,సన్మానాలు, సత్కారాలు అనేకం కులుకు భజన పుల్లయ్య పొందడం విశేషం. ఇన్ని అవార్డులు ప్రముఖుల చేత ప్రశంసలు పొందిన కులుకుభజన పుల్లయ్యకు సొంత ఇల్లు లేదు. ప్రభుత్వం కళాకారులను ప్రోత్సహించి పుల్లయ్యకు ఆర్థికసాయం అందించి సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలని ఆయన శిష్యులు కోరుతున్నారు.



ఇటలీ దేశంలో అవార్డు అందుకుంటున్న పుల్లయ్య

# జానపద కళలకు జీవం పోస్తున్న కత్తి

- 4 వేల మంది కళాకారులకు శిక్షణ
- ఉమ్మడి రాష్ట్రాల్లో ఎన్నో ప్రదర్శనలు
- పలు నంది అవార్డులు రామలింగారెడ్డికి సొంతం



భీముడి వేషధారణలో కత్తి రామలింగారెడ్డి

సంబేపల్లె, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): సమాజంలో ఎంతో మంది కళాకారులను చూస్తూ ఉన్నాం చెక్కభజనలు, కోలాటాలు, లంబాడీ నృత్యాలు, మల్లెదర కుక్కలు, పిల్లనగ్రోవి, నృత్యాలు, కూచిపూడి నృత్యాలు ఇలా చెప్పుకుంటూపోతే ఎన్నో కలవు. అందులో కలలు 64 అందులో జానపదం ఒకటి. జానపదం అనగానే అందరికీ గుర్తుకొచ్చేవి పల్లెటూర్లు, పచ్చని పొలాలు, పిచ్చుకలు, గువ్వలు చేసే వాటి శబ్దాలు, వరినాట్లు వేస్తూ మహిళలు పాడే పాటలు అందరికీ వినసొంపుగా ఉంటూ జానపద పాటలు అందరి మనసులను ఆనందింపజేస్తాయి. ఇలాంటి జానపద కలలకు జీవం పోస్తూ కళామ్మతల్లి ముద్దుబిడ్డగా పేరు సాధించాడు కత్తి రామలింగారెడ్డి. ఎంతోమంది కళాకారులను తీర్చిదిద్ది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎన్నో నృత్య ప్రదర్శనలు చేసి తనదైన శైలిలో అందరినీ మెప్పించి ఎన్నో అవార్డులను సొంతం చేసుకుని 2024లో మనం ఫౌండేషన్ అధ్వర్యంలో నంది అవార్డు సొంతం చేసుకుని డాక్టరేట్‌ను పొందారు. ఆయన సొంత ఊరు సంబేపల్లె మండలం గున్నికుంట్ల గ్రామం, కత్తివాండ్లపల్లె. కత్తి నారాయణమ్మ, వెంకటరెడ్డిల దంపతులకు చెందిన ఈయన తండ్రి జానపద పాటలతో ఆకర్షితుడై తండ్రిని ఆదర్శంగా తీసుకుని జానపదంపై పట్టు సాధించారు. శ్రీలక్ష్మి వెంకటేశ్వర నాట్య కళామండలి స్థాపించి 45 సంవత్సరాలుగా సుమారు 4 వేల మంది జానపద కళాకారులకు శిక్షణ ఇచ్చి తిరుమల-తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో కోలాటాలు, చెక్కభజనలను ప్రదర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం భజన మండలిలో సుమారు 110 బృందాల రిజిస్ట్రేషన్ ఉచితంగా చేయించినట్లు తెలిపారు. కడప, చిత్తూరు జిల్లాల కలెక్టర్లతో పాటు టీటీడీ ఈవో ఆర్గనైజర్ల ద్వారా సన్మానాలు, ప్రశంసలు పొందారు. హైదరాబాదులో గత ఏడాది డిసెంబరులో జరిగిన పోటీల్లో మనం సంస్థ ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో వేణుగోపాలచారి చేతుల మీదుగా నంది అవార్డుతో పాటు డాక్టరేట్ సొంతం చేసుకున్నారు.



అవార్డు అందుకుంటున్న రామలింగారెడ్డి



రామలింగారెడ్డి ఆధ్వర్యంలో కోలాటం ప్రదర్శన

### సంతోషంగా ఉంది



గ్రామీణ ప్రాంతంలో ఎంతోమందిని కళాకారులుగా తీర్చిదిద్దడం సంతోషంగా ఉంది. తిరుమల-తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో జరిగిన కోలాటాలు, చెక్కభజనలు భజన బృందాలుగా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించి వారిని ప్రోత్సహించడం జరుగుతుంది. ప్రాచీన కలలను కాపాడడం, ఆదరించడం ఎంతో సంతృప్తినిస్తోంది.

\- కత్తి రామలింగారెడ్డి

## డీడీఆర్‌సీని విజయవంతంగా నిర్వహించాలి : జేసీ



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ ఆదర్శ్ రాజేంద్రన్

రాయచోటి(కలెక్టరేట్), ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఇన్‌చార్జి మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 8న నిర్వహించబోయే డీడీఆర్‌సీ సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించాలని అధికారులను జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆదేశించారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఈ నెల 8న జరగబోయే డీడీఆర్‌సీ (డిస్ట్రిక్ట్ డెవలప్‌మెంట్ రివ్యూ కమిటీ) సమావేశంపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ జిల్లా అధికారులందరూ వారి శాఖలకు సంబంధించిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్ర నివేదికలను అందజేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడికి రిమాండ్



నిందితుడి అరెస్టు చూపుతున్న టూటౌన్ పోలీసులు

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): హత్యాయత్నం కేసులో నిందితుడిని రిమాండ్‌కు తరలించినట్లు టూటౌన్ ఎస్ఐ తెలిపారు. పోలీసుల వివరాల మేరకు కలికిరి మండలం, పొట్టేకుల వారిపల్లెకు చెందిన వేణుగోపాల్‌రెడ్డి(47) తన భార్యకు మరొకరితో వివాహేతర సంబంధం ఉందని అనుమానించాడు. ఈ నెల 1న రాత్రి 7.30 గంటల సమయంలో రాంనగర్ పార్కులో ఉన్న సురేంద్రరెడ్డిపై కత్తితో దాడి చేశాడు. ఈ దాడిని అడ్డుకున్న మరొక వ్యక్తి శ్రీనివాసులుపై కూడా దాడి చేశాడు. ఇందులో గాయపడిన ఇరువురూ చికిత్స పొందుతున్నారు. కాగా, ఈ కేసులో నిందితుడిని శుక్రవారం అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ రమణ, హెడ్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## రేపు షూటింగ్‌బాల్ జట్టు ఎంపిక

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): స్థానిక నిమ్మనపల్లె బైపాస్ రోడ్డులోని ప్రైమ్ స్పోర్ట్స్ ఎరీనాలో ఈ నెల 6న ఉదయం 9 గంటల నుంచి సబ్ జూనియర్ షూటింగ్ బాల్ జిల్లా బాల, బాలికల జట్లు ఎంపిక చేస్తున్నట్లు షూటింగ్‌బాల్ జిల్లా కార్యదర్శి గౌతమి తెలిపారు. 2008 ఏప్రిల్ 1 తరువాత పుట్టిన వారు పోటీలకు అర్హులని, తమ ఆధార్ కార్డును తప్పక తీసుకురావాలని చెప్పారు. వివరాలకు 6281881022ను సంప్రదించాలన్నారు.

# కార్యకర్తలకు టీడీపీ అండగా ఉంటుంది

- ఐటీడీపీ రాష్ట్ర కోఆర్డినేటర్ చింతకాయల విజయ్



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటేశ్ ఆరోగ్యస్థితిపై వైద్యులతో మాట్లాడుతున్న విజయ్

మదనపల్లెటౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): టీడీపీ కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని ఐటీడీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల విజయ్ తెలిపారు. మదనపల్లెలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఐటీడీపీ పార్లమెంట్ కార్యదర్శి వేల్పుల వెంకటేశ్‌ను శుక్రవారం ఆయన పరామర్శించారు. తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తనయుడు జునైద్ అక్బారీలతో కలిసి స్థానిక ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వెంకటేశ్‌ను పరామర్శించి, ఆయన కుటుంబీకులకు ధైర్యం చెప్పారు. వెంకటేశ్ వైద్యఖర్చులకు గానూ రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా అజయ్ విలేకర్లతో మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వెంకటేశ్‌ను కాపాడుకోవడానికి పార్టీ అధిష్టానం కృత నిశ్చయంతో ఉందన్నారు. మంత్రి లోకేశ్, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, శ్రీరామ్ చినబాబు వెంకటేశ్ ఆరోగ్యస్థితిపై ప్రతిరోజూ ఆరా తీస్తున్నారన్నారు. వెంకటేశ్ ముగ్గురు పిల్లలను ఎన్టీఆర్ ట్రస్టు తరపున చదివించి ఆదుకుంటామన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎస్పీ మస్తాన్, దొరస్వామినాయుడు, పూలకుంట్ల హరిబాబు, చిన్న మహేష్, పఠాన్ ఖాదర్‌ఖాన్ పాల్గొన్నారు.

## కలికిరిని ఎడ్యుకేషన్ హబ్‌గా చేశాం

- ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ రెడ్డి

కలికిరి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): కలికిరిని ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దామని పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. జేఎన్టీయూ వస్తే జిల్లాకు యూనివర్సిటీ లేనిలోటు తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో క్రీడోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడారు. కలికిరిలో ఇంజినీరింగ్ కళాశాల, సైనిక్ స్కూల్, మూడు పాలిటెక్నిక్ కళాశాలలు, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, ఉర్దూ జూనియర్ కళాశాల, బాలికల గురుకుల పాఠశాలలతోపాటు సీఆర్పీఎఫ్, ఐటీబీపీ, బీఎస్ఎఫ్‌లాంటి ప్రతిష్టాత్మక సంస్థలను ఏర్పాటు చేయడానికి నిరంతరం శ్రమించినట్లు చెప్పారు. జేఎన్టీయూకు ఆనుకునే 1200 ఎకరాలతో పారిశ్రామికవాడను కూడా సిద్ధం చేశామన్నారు. ఇదే స్ఫూర్తితో ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఈ కళాశాల సర్వతోముఖాభివృద్ధికి చేయూతనివ్వాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న అంతర్జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు చంద్రశేఖర్ రాజు మాట్లాడుతూ క్రీడారంగంలో కష్టపడితే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. 2014 నుంచి 2024 వరకూ తాను పాల్గొన్న జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో తప్పనిసరిగా మెడల్ సాధించా అన్నారు. తన కష్టానికి ప్రతిఫలంగానే ఆరు రకాల ప్రభుత్వ ఉద్యోగాలు తనముందు నిలిచాయన్నారు. చివరికి ఆదాయ పన్ను శాఖను ఎంచుకున్నట్లు చెప్పారు. అనంతరం వివిధ క్రీడల్లో గెలుపొందిన వారికి మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశ్వర రావు, వైస్ ప్రిన్సిపాల్ త్యాగరాజు, కళాశాల హెచ్‌ఓడీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీకి ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ

- జిల్లా వెనుకబడిన తరగతుల శాఖ అధికారి సురేశ్

రాయచోటికలెక్టరేట్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీకి సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని, దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతులశాఖ అధికారి సురేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అర్హులైన వారు రాయచోటిలోని బీసీ సంక్షేమ శాఖ కార్యాలయం (గిరిజన బాలుర పాఠశాల వెనుక, రాజంపేట రోడ్డు)లో దరఖాస్తులు పొంది అక్కడే సమర్పించాలన్నారు.

## ఆస్తి పన్ను చెల్లింపుదారులకు శుభవార్త

- 30 లోపు చెల్లిస్తే 5 శాతం పన్ను రాయితీ

రాయచోటిటౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): ఆస్తి పన్ను చెల్లింపుదారులకు రాష్ట్ర మున్సిపల్‌శాఖ శుభవార్త చెప్పింది. ఈ నెల 30వ తేది లోపు ఆస్తిపన్ను చెల్లిస్తే 5 శాతం పన్ను రాయితీ ఇస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు రాయచోటి మున్సిపల్ కమిషనర్ వాసుబాబు శుక్రవారం తెలిపారు. అయితే పన్ను డిమాండ్ నోటీసులను ఆన్‌లైన్‌లో విడుదల అయ్యాక ఈఆర్‌పీ ద్వారా పన్ను చెల్లింపు ఆప్షన్ వస్తుందని, అందుకోసం ఈ నెల 6 నుంచి వేచి చూడాలన్నారు. ఈ సదావకాశాన్ని రాయచోటి పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

పీలేరు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): పీలేరు పట్టణం కడప రోడ్డులోని మద్యం దుకాణం వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు పీలేరు ఎస్ఐ బాలకృష్ణ తెలిపారు. ఆయన కథనం మేరకు గురువారం రాత్రి సుమారు 12.40 గంటల సమయంలో మద్యం దుకాణం వద్ద గుర్తు తెలియని శవం ఉన్నట్లు సమాచారం అందడంతో తమ సిబ్బంది అక్కడికి వెళ్లి మృతదేహాన్ని పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. మృతుడు లైట్ బ్లూ కలర్ రంగు టీ-షర్టు, నలుపు రంగు షార్ట్ వేసుకుని ఉన్నాడని, అతని వయస్సు 35-40 ఏళ్ల మధ్య ఉంటుందని, అతని కుడి భుజంపై పచ్చబొట్టు ఉందన్నారు. ఎవరైనా గుర్తిస్తే 9440796744, 9440796745 నెంబర్లకు సమాచారం అందించాలని ఆయన కోరారు.

## పోలీసుల అనుమతి తప్పనిసరి

- ఏఎస్పీ మనోజ్‌హెగ్డే



ముస్లిం మైనార్టీ నేతలతో సమావేశమైన ఏఎస్పీ

రాజంపేటటౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ బిల్లులను లోక్‌సభలో ఆమోదించిన సందర్భంగా ముస్లిం సమాజం తరపున ఎవరైనా నిరసనలు, ధర్నా కార్యక్రమాలు చేపట్టాలంటే ముందస్తుగా పోలీసుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని రాజంపేట ఏఎస్పీ మనోజ్‌హెగ్డే ముస్లింలకు సూచించారు. శుక్రవారం రాజంపేట పట్టణ పోలీసుస్టేషన్‌లో పట్టణ మసీదుల కమిటీల సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ కొంతమంది ముస్లింలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తారని అలాంటివారి మాటలు నమ్మకూడదన్నారు. ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు, ధర్నాలు చేపడితే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ పి.రాజా, ఎస్ఐ లక్ష్మీప్రసాద్, పట్టణంలోని మసీదుల కమిటీల సభ్యులు, ముస్లింలు తదితరులు పాల్గొన్నారు.

## ఇరువురు యువకులపై కేసు నమోదు



యువకులను అరెస్టు చేసిన పోలీసులు

రాయచోటిటౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలోని మదనపల్లె రోడ్డులో గురువారం సాయంత్రం స్కూటీపై వేగంగా, నిర్లక్ష్యంగా స్టంట్‌లు చేస్తూ బైక్ నడిపిన ఇరువురు యువకులను అదుపులోకి తీసుకుని వారిపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు రాయచోటి అర్బన్ సీఐ బీవీ చలపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ యువకులతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ లేని యువకులకు స్కూటీని ఇచ్చిన యజమానిని కూడా నిందితుడిగా చేర్చామన్నారు. తమ పిల్లలకు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఎవరూ ఎలాంటి వాహనాలను ఇవ్వకూడదని, తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు.

## వివాహిత అదృశ్యం

- పోలీసులకు ఫిర్యాదు

కలకడ, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని దేవళంపల్లెకు చెందిన వివాహిత గీత(42) అదృశ్యంపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ హరిబాబు తెలిపారు. ఇంటి పనుల విషయంలో గీతను ఆమె భర్త చెన్నయ్య మందలించడంతో గత నెల 26న ఆమె ఇంటి నుంచి వెళ్లిపోయింది. చుట్టుపక్కల, బంధువులను విచారించినా ఆచూకీ తెలియకపోవడంతో భర్త పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సీ తెలిపారు.

## పులివెందుల డీఎల్‌డీవోగా విజయలక్ష్మి

కలికిరి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): పులివెందుల డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారిగా వి.విజయలక్ష్మిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కర్నూలు జిల్లా పత్తికొండలో పనిచేస్తూ గత కొంతకాలంగా సెలవులో వున్న విజయలక్ష్మి సెలవు ముగించుకుని ఫిబ్రవరి 19న పోస్టింగ్ కోసం విన్నవించింది. దీనిపై పంచాయతీరాజ్ కమిషనరు పంపిన నివేదికను పరిశీలించిన ప్రభు త్వం ఆమెను పులివెందుల డీఎల్డీవోగా నియమించింది. ఈ మేరకు పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్య దర్శి శశిభూషణ్‌కుమార్ శుక్రవారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు.

## చట్టాలపై అవగాహన అవసరం

కడప రూరల్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): పారా లీగల్ వాలంటీర్లు, చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌లో పనిచేసే వారు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని డీఎల్ఎస్ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బాబాఫక్రుద్దీన్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్‌లో అండర్ ట్రయల్ రివ్యూ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బెయిల్, అప్పీల్, ష్యూరిటీలు, సాధికార కమిటీ, చట్టపరమైన సహాయం, డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్‌లపై వివరించారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ హరిబాబు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శాంత, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

# పసుపు.. బంగారమాయే

- చేతికి వస్తున్న పసుపు పంట
- క్రమేణా పెరుగుతున్న ధరలు
- మార్చి 15న క్వింటా రూ.8,500
- ఏప్రిల్ 3న క్వింటా రూ.12,499
- రెండు వారాల్లో రూ.4వేలు పెంపు
- అన్నదాతల్లో అనందం

కడప రూరల్/ చాపాడు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా 4170.68 ఎకరాలలో రైతులు పసుపు పంటను సాగుచేశా రు. ఎకరాకు రూ.30 నుంచి 40 క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చినట్లు రైతులు చెబుతున్నారు. ఈ లెక్కన 4170 ఎకరాలకు దాదాపు 1,50,000ల నుంచి 1,80,000ల క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చినట్లు అంచనా.. ఇప్పటి వరకు కడప మార్కెట్ యార్డులో 50వేల క్వింటాళ్ల వరకు రూ.61.50 కోట్ల విలువ చేసే పసుపు విక్రయాలు జరిగినట్లు వ్యాపారస్తులు భావిస్తున్నారు. ఈ సీజన్ ముగిసే వరకు రూ.200 కోట్లు వ్యాపారం జరుగుతుందని చెబుతున్నారు.



చింతకొమ్మదిన్నె మండలం వెంకటగారిపల్లెలో కల్లాల్లో ఆరబోసిన పసుపు

### పెరుగుతున్న పసుపు సాగు

జిల్లాలో పసుపు పంట సాగు గణనీయంగా పెరుగుతోంది. గత రెండేళ్ల నుంచి పసుపు పంటకు ఆశించిన దిగుబడులతో పాటు మంచి ధరలు ఉండడంతో రైతన్న ల్లో పంట సాగుకు ఆసక్తి కనబరుస్తున్నారు. దీంతో 2024 జూన్ నెలలో ఖరీఫ్ సాగు కింద 4170.68 ఎకరాలలో 23 మండలాల్లో పసుపు పంటను రైతులు సాగుచేశారు. ఇందులో మైదుకూరు మండలంలో అత్యధికంగా 1011.38 ఎకరాలలో సాగు చేయగా బి.కోడూరులో అత్యల్పంగా 00.80 ఎకరాలలో సాగుచేశారు.

> పసుపు పంట సాగు చేసిన రైతన్నల ఇంట సిరులు నిండుతున్నాయి. పసుపు ధరలు రోజు రోజుకు పెరుగుతుండటంతో రైతన్న కష్టానికి తగ్గ ఫలితం దక్కుతోంది. కడప మార్కెట్‌లో గురువారం క్వింటా రూ.12,700 ధర పలికింది. మూడు రోజుల నుంచి ఆశాజనకంగా ధరలు పలుకుతున్నాయి. గత నాలుగేళ్ల నుంచి చతికిలపడిన పసుపు ధరలు ఒక్కసారిగా ఎగబాకడంతో రైతులకు మంచి ఆదాయం వస్తోంది. ఈ ధరలు మరింతగా పెరి గే అవకాశం ఉందని వ్యాపారవర్గాలు పేర్కొంటున్నాయి.

### ముమ్మరంగా తవ్వకాలు

జిల్లాలో పసుపు పంట తవ్వకాలు ముమ్మరంగా సాగుతున్నాయి. 2024 జూన్‌లో సాగైన పంట 9 నెలల తరువాత మార్చిలో చేతికి వచ్చింది. ఒక్కసారిగా పశుపు తవ్వకాలు రావడంతో వాటి పనుల్లో రైతులు బిజీబిజీగా ఉన్నారు. కొన్ని ప్రాంతాల్లో తవ్వకాలు పూర్తైన చోట పసుపును కాల్చి కల్లాల్లో ఆరబోశారు. కొంత మంది రైతులు ఆయా గ్రేడులను తయారు చేసి విక్రయాలకు మార్కెట్‌కు తరలిస్తున్నారు. నాలుగు వంతుల్లో ఇప్పటికే ఒక వంతు పసుపును రైతులు విక్రయించారు. మిగిలిన రైతులు మార్కెట్‌లో ధరలు రోజురోజుకు పెరుగుతుండడంతో మరింత రేటు వస్తుందనే ఆశతో నిల్వ ఉంచుతున్నారు.

### క్రమేణా పెరుగుతున్న ధరలు

2024-25లో సాగైన పసుపు పంట ఇప్పుడిప్పుడే కడప వ్యవసాయ మార్కెట్‌కు వస్తుంది. ఈ తరుణంలో క్రమేణా ధరలు పెరుగుతున్నాయి. మరింతగా ధరలు పెరిగే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి. గత నెల మార్చి మొదటి వారంలో క్వింటా పసుపు రూ.8,000ల వరకు ఉండగా ఆ తరువాత క్రమేణా పేరుగుతూ మార్చి 30 నాటికి రూ. 11,300లకు చేరింది. ఆ తరువాత 4 రోజుల్లోనే రూ.1200లు పెరిగి ప్రస్తుతం రూ.12,499ల ధర పలుకుతోంది. మరింతగా ధరలు పెరుగుతాయన్న ఆశతో రైతులు తమ పంట ఉత్పత్తులను మార్కెట్‌కు తరలించకుండా నిల్వ చేశారు. దీంతో మార్కెట్‌లో విక్రయాలు మందకొడిగా సాగుతున్నాయి.

#### ఎకరాకు 40 క్వింటాళ్లు పండింది



2.70 ఎకరాలలో పసుపు పంటను సాగు చేశారు. ఎకరాకు ఎండిన పసుపు 40 క్వింటాళ్లు దిగుబడి వచ్చింది. మొత్తం 120 క్వింటాళ్లు పంట పండింది. ఏడాది పొడవునా కుటుంబ సభ్యులమంతా కష్టపడ్డాము. ఆశించిన రీతిలో పంట దిగుబడి వచ్చింది. మంచి ధరలు ఉండడం సంతోషంగా ఉంది.

- బత్తల శ్రీనివాసులు, రైతు, సీతారామపురం గ్రామం. చాపాడు మండలం

### కోస్తా జిల్లాల్లో పంట దెబ్బతినడతోనే ధరలు

కోస్తా జిల్లాల్లో తుఫానుల కారణంగా పసుపు పంట దెబ్బతినడంతోనే పసుపు ధరలు క్రమేణా పెరుగుతున్నాయని ట్రేడర్లు భావిస్తున్నారు. దుగ్గిరాల మార్కెట్ యార్డు పరిధిలోని ప్రకాశం, గుంటూరు, విజయవాడ తదితర జిల్లాల్లో తుఫానుల కారణంగా పంట ఉత్పత్తులు గణనీయంగా తగ్గిపోయాయి. అదే సమయంలో మన జిల్లాలో విస్తారంగా సాగైన పసుపు పంటకు తుఫానుల తాకిడి లేకపోవడంతో ఎకరాకు 30 నుంచి 40 క్వింటాళ్ల మేర ఆశించిన దిగుబడులు రావడంతో పాటు ధరలు కూడా ఆశాజనకంగా ఉన్నాయంటున్నారు. పైగా ఏపీలోని పసుపు బగ్లాదేశ్‌తో పాటు ఇతర పోరుగు దేశాలకు ఎగుమతి అవుతుందని.. ఈ కారణంగా కూడా ధరలు పెరుగుతున్నాయని వ్యాపార వర్గాలు పేర్కొంటున్నాయి.

## 175 బస్తాల చౌక బియ్యం స్వాధీనం



పట్టుబడిన బియ్యం బస్తాలతో ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు

చెన్నూరు, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్పరపల్లె సమీపంలోని ఓ ఖాళీ స్థలంలో అక్రమంగా రవాణా చేసేందుకు నిల్వ ఉంచిన 175 బస్తాల చౌక బియ్యాన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు శుక్రవారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నారు. చెన్నూరుకు చెందిన బ్రహ్మా య్య వివిధ ప్రాంతాల నుంచి బియ్యాన్ని సేకరించి వాటిని 175 బస్తాలుగా చేర్చి ఓ వాహనంలో బయటికి తరలించేందుకు సిద్ధంగా పెట్టుకున్నాడు. ఈ విషయం తెలియడంతో కడప ప్రాంతీయ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్సు మెం టు అధికారి శ్రీనివాసరావు సిబ్బందితో దాడి చేసి బియ్యం పట్టుకున్నారు. బ్రహ్మయ్య, వెంకటసుబ్బయ్య అనే వ్యక్తులపై స్థానిక పోలీసుస్టేషనులో కేసు నమోదు చేశారు. 175 బస్తాల విలువ రూ.6,94,450 ఉంటుందని తెలిపారు. బియ్యాన్ని మండల ఆర్ఐ కౌశిక్, వీఆర్వో ద్వారా పంచనామా చేయించి సీఎస్‌డీటీ మనోజ్‌కు అప్పగించామని తెలిపారు. విజిలెన్స్ ఇన్‌స్పెక్టరు ఎం.శివన్న, ఏవో బాల గంగాధర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం... నిందితుడి అరెస్టు

పులివెందుల, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పార్నపల్లె రోడ్డులో కోతిసమాధి వద్ద గంజాయి విక్రయిస్తున్న చట్టా మల్లికార్జున అనే యువకుడి అరెస్టు చేసి.. 1.07కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు అర్బన్ సీఐ నరసింహులు తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం 1గంట ప్రాంతంలో చిన్నరంగాపురానికి చెందిన చట్టా మల్లికార్జున గంజాయి విక్రయిస్తున్నాడని సమాచారం అందిందన్నారు. ఈ మేరకు తమ సిబ్బందితో దాడి చేసి మల్లికార్జునను అరెస్టు చేసి... కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టింగ్ పెట్టిన వ్యక్తి అరెస్టు

కడప(క్రైం), ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): వక్ఫ్ బోర్డుకు సంబంధించి మతాలను రెచ్చగొట్టే విధంగా పోస్టింగ్‌లు పెట్టిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఒన్‌టౌన్ పోలీసులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల వక్ఫ్ బోర్డుకు సంబంధించి బిల్లును ఆమోదించింది. దీనిపై కడపకు చెందిన మహ్మద్ జాకీర్ హుస్సేన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మతాలను రెచ్చగొట్టేలా సోషియల్ మీడియాలో పోస్టు చేశాడు. ఈ మేరకు అతన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కాగా, మతాలను రెచ్చగొట్టేలా ఎవరైనా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కఠినచర్యలు తీసుకుంటామని వన్‌టౌన్ సీఐ రామక్రిష్ణ హెచ్చరించారు.

## రవాణా పేరుతో సరుకును కాజేసిన ఇద్దరు అరెస్టు



మాట్లాడుతున్న బద్వేలు రూరల్ ఇన్‌స్పెక్టరు నాగభూషణం

గోపవరం, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): రవాణా పేరుతో సరుకును కాజేసిన ఇద్దరు నిందితులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. బద్వేలు రూరల్ సీఐ నాగభూషణం వివరాల మేరకు.. ఆకుల మహేశ్, పుంగవనం శివకుమార్ తరచూ వాహనాలను సరుకు రవాణా కోసం పంపుతుంటారు. ఆకుల మహేశ్ తన మినీ లారీకి శివకుమార్ సహాయంతో నెంబర్ ప్లేటు మార్చి ఆర్సీ, ఎఫ్‌సీ పర్మిట్, ఆధార్, డ్రైవింగ్ లైసెన్సు నకిలీవి తయారు చేశాడు. వీటితో నెల్లూరుకు చెందిన తన స్నేహితుడిని డ్రైవర్‌గా పెట్టి గత నెల 20వతేదీ గోపవరం పరిధిలోని సెంచరీ ఫ్యాక్టరీకి చెందిన సుమారు రూ.5లక్షల విలువ గల ప్లైవుడ్ మెటీరియల్‌ను లోడ్ చేసుకుని కలకత్తాకు పంపాడు. అయితే లోడును నెల్లూరులోని ఒక రూములో దించి ఫోన్లు స్విచ్ ఆఫ్ చేశారు. గత నెల 25న ఇదే విధంగా రూ.5 లక్షల విలువ గల పామాయిల్ డబ్బాలను లోడ్ చేసుకుని చేరవేయాల్సిన పాయింట్‌కు చేర్చకుండా ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నాడు. దీనిపై నెల్లూరు జిల్లా ముత్తుకూరు పోలీసులకు ఫిర్యాదు రాగా గత నెల 31 తేదీన అక్కడ కేసు నమోదైంది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా శుక్రవారం నిందితులను పీపీకుంట సమీపంలో బద్వేలు రూరల్ సీఐ అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.5లక్షల ప్లైవుడ్ మెటీరియల్‌ను, నకిలీ రికార్డులు తయారు చేయడానికి ఉపయోగించిన శివకుమార్ సెల్‌ఫోను స్వాధీనం చేసుకున్నారు.

## కడప ఆరోగ్యశాఖ వైద్య సేవల డిప్యూటీ డైరెక్టర్ బదిలీ

కలికిరి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): కడప ఆరోగ్య వైద్య సేవల ప్రాంతీయ సంచాలకుల కార్యాలంలో డిప్యూటీ డైరెక్టరుగా పనిచేస్తున్న పి.భక్తవత్స లం బదిలీ అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఆయనకు జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పిస్తూ మంగళగిరిలోని వైద్య సేవల రిక్రూట్‌మెంట్ బోర్డులో నియమించింది. పదిహేను రోజుల్లోగా ఆయన పదోన్నతి స్థానంలో చేరాలని కూడా ఆదేశిస్తూ ఆరోగ్య వైద్యశాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## వక్ఫ్ బిల్లుపై వైసీపీ ద్వంద్వ వైఖరి

- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

కడప ఎర్రముక్కపల్లె, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): వైసీపీ లోక్‌సభలో ఒకలా.. రాజ్యసభలో మరోలా ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు ఆర్.శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. శుక్రవారం నగరంలోని ద్వారకా నగర్‌లోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు అమెండ్‌మెంట్ బిల్‌కు సంబంధించి వైసీపీ లోక్‌సభలో ఒక వైఖరి.. రాజ్యసభలో మరో వైఖరి ప్రదర్శిం చిందన్నారు. లోక్‌సభలో బిల్లును వ్యతిరేకిస్తున్నామని చెబుతూ ఒక ఎంపీ కూడా బిల్లు వ్యతిరేకంగా మాట్లాడలేదని చెప్పారు. రాజ్యసభలో మాత్రం ఏడుగురు ఎంపీలు వక్ఫ్ బిల్లుకు అనుకూలంగా ఓటు వేశారని చెప్పారు. టీడీపీ ఎన్డీఏలో భాగస్వామ్యం కాబట్టి బహిరంగంగా బిల్లును మూడు సవరణలతో ప్రతిపాదనలు చేయడం జరిగిందన్నారు. ఆ మూడు ప్రతిపాదనలు కూడా కేంద్రం ఆమోదించిందని చెప్పారు. సవరణలు ప్రతిపాదించిన పార్టీ ఒక్క టీడీపీ మాత్రమేనని చెప్పారు. ముస్లింల మనోభావలు వారి ఐక్యత కోసం టీడీపీ నిత్యం పనిచేస్తోందన్నారు. వక్ఫ్ ఆస్తులకు రక్షణ కల్పించింది టీడీపీ మాత్రమేనని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పెన్నా నదిపై వంతెన నిర్మాణానికి మోక్షం

- తాడిపత్రి నుంచి కొండాపురం వరకు రాకపోకలకు తొలగిన అడ్డంకి
- రూ.34 నుంచి రూ.62 కోట్లకు అంచనాలు పెంచి మంజూరు

కలికిరి, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): అనంతపురం జిల్లా తాడి పత్రి మండలం బొందలదిన్నె నుంచి కడప జిల్లా కొండాపురం మండలం సిరిగేపల్లె (సంకేపల్లె, ఎస్.కొత్తపల్లె మీదుగా) వరకు ఉన్న రహదారిని బొందలదిన్నె వద్ద జాతీయ రహదారి (ఎన్‌హెచ్ 67)కి కలుపుతూ పెన్నా నదిపై వంతెన నిర్మాణం పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. 2018లో అప్పటి టీడీపీ ప్రభుత్వం ఈ వంతెన నిర్మాణానికి రూ.34 కోట్లు నిదులు మంజూరు చేసింది. అప్పట్లో ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు ఈ వంతెన కోసం నిధులు మంజూరు చేసింది. ఆ తరువాత వచ్చిన వైసీపీ ప్రభుత్వంలో ఈ వంతెన నిర్మాణం పని మూలన పడింది. తాజాగా కూటమి ప్రభుత్వం రహదారుల నిర్మాణాలకు ప్రాధాన్యం ఇస్తుండ టంతో పెరిగిన ధరలతోపాటు పెన్నానది అంతర్భాగంలో గడికోట రిజర్వాయరు బ్యాక్ వాటర్ నిల్వలను పరిగణనలోకి తీసుకుని కొత్త అంచనాలు రూపొందించారు. దీంతో రూ.34 కోట్ల నుంచి 62 కోట్లకు వ్యయం పెరిగింది. ఈ మేరకు పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం కొత్త అంచనాలతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందజేసింది. పరిశీలించిన ప్రభు త్వం వంతెన నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నిధుల విడు దలకు ఆర్థిక శాఖ ఆమోదం కూడా లభించింది. ఫలితంగా పెన్నా నదిపై 67వ నంబరు జాతీయ రహదారికి పెన్నా నదిపై బొందలపల్లె వద్ద వంతెన నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశిస్తూ పంచాయతీ రాజ్, గ్రామీణా భివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు.

## కీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ధి

- కేసు నమోదు చేసిన పోలీసులు

బద్వేలుటౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): విద్యార్థినులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన అసభ్యంగా ప్రవర్తించడంతో దేహశుద్ధి చేశారు. ఈ సంఘటన బద్వేలు పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. బద్వేలు పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో కంప్యూటర్ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న పెంచలయ్య 6వ తరగతి చదివే విద్యార్థినుల పట్ల విద్యార్థినుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ... ఈ విషయాలను ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ బెదిరించేవాడు. దీంతో విద్యార్థినులు ఎవరికి చెప్పుకోవాలో తెలియక మనోవేదనకు గురయ్యేవారు. అయితే ఆ కీచక ఉపాధ్యాయుడు వికృత చేష్టలు శృతిమించి పోవడంతో ఓ విద్యార్థిని ఏడుస్తూ ఉండటంతో తల్లిదండ్రులు గమనించి.. ఏమి జరిగిందో చెప్పమని అడగటంతో విషయం బయట పడింది. శుక్రవారం ఉదయం తల్లిదండ్రులు, బంధువులు ఆ పాఠశాల వద్దకు చేరుకొని ఆ కీచక ఉపాధ్యాయుడికి దేహశుద్ధి చేశారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కీచక ఉపాధ్యాయుడు పెంచలయ్యను అదుపులోకి తీసుకొని తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.




బహిరంగ ప్రకటన

ICICI Bank ICICI బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : ల్యాండ్ మార్క్, రేస్ కోర్సు సర్కిల్, వడోదర - 390 007.
కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా - కుర్లా కాంప్లెక్స్, ముంబాయి 400 051.

బంగారం ఇ-వేలం సహిత ఆహ్వాన ప్రకటన

ICICI బ్యాంక్ లిమిటెడ్ ("ICICI బ్యాంక్") నుండి వారిచే వినియోగించబడిన బంగారు ఆభరణాలపై రుణవసతి ("వసతి")గా పొందిన వారి బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా దిగువ పేర్కొనబడిన రుణగ్రహీతలకు నోటీసులు జారీ చేయబడినవి. తమ బకాయిలను తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు విఫలమైనందున, తప్పనిసరి పరిస్థితిలో ఏప్రిల్ 16 2025న, తనఖా చేయబడిన బంగారు ఆభరణములకు మేము ఇ-వేలము నిర్వహించుచున్నాము. ముందస్తు సమాచారం లేకుండా ఖాతాను తొలగించు / వేలము తేదీని మార్చు హక్కును ICICI బ్యాంక్ కలిగియున్నది. ఇ-వేలము ఆన్‌లైన్ ద్వారా మ.12.30 గం. నుండి మ.3.30 గం.ల మధ్య https://gold.samil.inలో నిర్వహించబడును. సవివర నియమ నిబంధనల కొరకు దిగువ ఇచ్చిన వెబ్‌సైట్‌కు లాగిన్ అవ్వండి. రుణగ్రహీత మరణించినచో న్యాయవారసులకు అన్ని నిబంధనలు వర్తిస్తాయి.

| రుణ ఖాతా నెం. | ఖాతాదారు పేరు |
|---|---|
| శాఖ పేరు: కర్నూలు | |
| 027962019487 | ఎ చంద్ర శేఖర్ |
| శాఖ పేరు: హిందూపురం | |
| 067262006589 | అక్తర్ అస్మా |
| శాఖ పేరు: నంద్యాల | |
| 068862004972 | పల్లపు మనోహర్ |
| శాఖ పేరు: కనిగిరి | |
| 069862017816 | మోతుకూరి కృష్ణ |
| శాఖ పేరు: విశాఖపట్నం- హెచ్‌పిసిఎల్ | |
| 126962002875 | దినేష్ కుమార్ గుర్జార్ |
| శాఖ పేరు: పోరంకి | |
| 236862001951 | తిరుపతి కిషోర్ |
| శాఖ పేరు: విశాఖపట్నం-అక్కయ్యపాలెం | |
| 241162001214 | రాజేశ్వరరావు బల్లా |
| శాఖ పేరు: నెల్లూరు-వేదాయపాలెం | |
| 250362002613 | చలమల వినోద్ కుమార్ రెడ్డి |
| 250362002707 | చలమల వినోద్ కుమార్ రెడ్డి |
| 250362002709 | చలమల వినోద్ కుమార్ రెడ్డి |
| 250362002810 | చలమల వినోద్ కుమార్ రెడ్డి |
| శాఖ పేరు: తెనాలి | |
| 253162006827 | నంబూరు వివిఎంటి నాగ ఫణీంద్ర |

| రుణ ఖాతా నెం. | ఖాతాదారు పేరు |
|---|---|
| శాఖ పేరు: సత్తెనపల్లి | |
| 285362000584 | [illegible] |
| శాఖ పేరు: [illegible] | |
| 307262002722 | ఇంజరాపు శ్రీను |
| శాఖ పేరు: జంగమేశ్వరపురం | |
| 307362001310 | మందలపు నరసింహారావు |
| 307362001376 | మందలపు నరసింహారావు |
| 307362001967 | మందలపు నరసింహారావు |
| శాఖ పేరు: పలమనేరు-ఆంధ్రప్రదేశ్ | |
| 363162002408 | కె సురేష్ |
| 363162002423 | కె సురేష్ |
| శాఖ పేరు: పీలేరు | |
| 375562002355 | ఎం [illegible] |
| శాఖ పేరు: వుయ్యూరు-ఆంధ్రప్రదేశ్ | |
| 375962002424 | ఇందుపల్లి లిఖిత చంద్రిక |
| శాఖ పేరు: గుంటూరు | |
| 630762031656 | బ్రహ్మయ్య కర్నాటి |
| శాఖ పేరు: నెల్లూరు | |
| 631062022423 | షేక్ యాస్మిన్ బాబు |
| 631062022535 | షేక్ యాస్మిన్ బాబు |
| 631062022604 | షేక్ యాస్మిన్ బాబు |
| శాఖ పేరు: ఏలూరు | |
| 631362011494 | పూసల సాయిప్రసన్న |
| శాఖ పేరు: కర్నూలు- సి క్యాంపు | |

| రుణ ఖాతా నెం. | ఖాతాదారు పేరు |
|---|---|
| 756762001649 | షేక్ అబ్దుర్ రెహమాన్ |
| 756762002166 | షేక్ అబ్దుర్ రెహమాన్ |
| శాఖ పేరు: విశాఖపట్నం- షీలా నగర్ | |
| 789462000204 | [illegible] |
| శాఖ పేరు: బెంగళూరు-సర్జాపూర్ [illegible] | |
| 194962000685 | నాగిరెడ్డి రాజశేఖర రెడ్డి |
| శాఖ పేరు: హైదరాబాద్- శివం రోడ్ | |
| 236262001720 | గరిగిపాటి ఫణి ప్రసన్న |
| శాఖ పేరు: హైదరాబాద్ బంజారాహిల్స్ 14 | |
| 236562002510 | బోడిరెడ్డి నాగిరెడ్డి |
| శాఖ పేరు: కోదాడ, తెలంగాణ | |
| 363362004881 | మునగపాటి నరసింహారావు |
| శాఖ పేరు: హైదరాబాద్-విద్య నగర్ | |
| 568462000074 | గరిగిపాటి ఫణి ప్రసన్న |
| శాఖ పేరు: హైదరాబాద్- కూకట్‌పల్లి | |
| 631262037019 | అలవాల దినేష్ రెడ్డి |
| శాఖ పేరు: హైదరాబాద్- ఐడిఏ బొల్లారం రోడ్ | |
| 720462000870 | బల్లెడ మధుబాబు |

తేది: 05.04.2025
ప్రదేశం: చిత్తూరు, గుంటూరు, అన్నమయ్య, కాకినాడ, ఏలూరు, కృష్ణా, కర్నూలు, నంద్యాల, పల్నాడు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, శ్రీ సత్యసాయి, విశాఖపట్నం, అనంతపురం, తూర్పు గోదావరి, కోదాడ, శ్రీకాకుళం
సం/- అధీకృత అధికారి ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ తరఫున



ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786, 9703618705, 9703618710, 9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

**CHANGE OF NAME**

I, KISHORE JAYARAMAN SOUNDARAJAN, S/o Soundarajan.J, residing at Door No.3-317/4, Godugumur, Greamspet, Chittoor Town & Mandal, Chittoor District-517002, A.P hereby inform that I have changed my minor son name from KUSHAL MADHU KISHORE (Old Name) to KUSHAAL MADHU KISHORE (New Name) for all future purposes

AJT - 4583

**CHANGE OF NAME**

I, SHIYA SHAMSHAD BEE (Old Name), W/o SHAIK IBRAHIM ALI, residing at 31-1036,Housing Colony, Mangasamudram Rural,Chittoor - 517004, A.P hereby declare that I have changed my name as SHAIK SHAMSHAD BEE(New Name) for all future purposes.

AJT - 4584

**CHANGE OF NAME**

I, SHIYA IBRAHIM ALI (Old Name), S/o Late SHAIK JANI BASHA, residing at 31-1036, Housing Colony, Manga samudram Rural, Chittoor - 517004, A.P hereby declare that I have changed my name as SHAIK IBRAHIM ALI (New Name) for all future purposes.

AJT - 4584

**WANTED**

తిరుపతిలో ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్స్ (M/F), Lady టెలికాలర్స్ కావలెను. మంచి కమీషన్ + ఇన్సెంటీవ్ ఇవ్వబడును. సెల్: 73860 67366.

AJT - 1109

**బంగారం కొనబడును**

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647

AJA- 227111

**CHANGE OF NAME**

I, Battala Maha Lakshmi (Old Name) W/o Bandi Reddappa, D.No.7-203, S.N.Puram, Venkatagiri, High School, Tirupati, Tirupati Dist. - 517501, I changed my name to Bandi Lakshmi. Henceforth I, Will be known as BANDI LAKSHMI.

AJT - X

**PASSPORT LOST**

I , SYED FARZANA BANU ( MOTHER ) , W/O SYED ABDUL WAHEED ( FATHER ) , R/o ,12-3-269 , Isuka Street, Tirupati -517 501 , Tirupati Dist ,A.P., India . has been Lost my Son ( SYED ABDUL MUQEET , S/O . SYED ABDUL WAHEED ) Indian Passport bearing No :: K 9161186 : 21/03/2013 , DOE : 20/03/2018 , POI : Hyderabad, While Travelling my Self With my Husband ,On 26/03/2025 sharp 10:30 AM On The Way By Bike At Near Rtc Bus Stand Circle ,Tirupati. Any One Trace The Passport Please Handover Above Address .

AJT - 1115

**PASSPORT LOST**

I , SYED ABDUL WAHEED, S/o SYED ABDUL SATTAR , R/o ,12-3-269 , Isuka Street , Tirupati -517 501 , Tirupati Dist, A.P., India . I have Lost my Indian Passport bearing No :: S 1478035 , DOI : 02/05/2018, DOE : 01/05/2028 , POI : Vijayawada , While Travelling My self with my wife ,On 26/03/2025 sharp 10:30 AM On The Way By Bike At Near Rtc Bus Stand Circle ,Tirupati. Any One Trace The Passport Please Handover Above Address .

AJT - 1116

**CHANGE OF SURNAME**

I, Nanbal Krishna Kumari (Old Name), W/o Nanbal Gopal Krishnaiah, residing at 41/133-4-8-1, Bharathi Kanal Bar Street, Sankarapuram, YSR District, 516002. I declared that I have changed my surname as NANUBALA KRISHNA KUMARI (NEW NAME).

AJT - 1117

**WANTED**

Staff, PROs & Counselors for Sri Vedanarayana Junior & Degree College, Narayanavanam Road, Puttur. Cont. : 9494065427

AJT - 167830

**WANTED**

Wanted Cashier, Tea Master and Security needed in Hotel Ramana Villas. Cont. : Mobile : 8522071377

AJT - 200861

**PASSPORT LOST**

I, SYED FARZANA BANU ,W/o .SYED ABDUL WAHEED , R/o ,12-3-269 , Isuka Street , Tirupati -517 501 , Tirupati Dist ,A.P., India . I have Lost my Indian Passport bearing No : K 6914957, DOI : 02/11/2012 , DOE : 01/11/2022 , POI : Hyderabad , While Travelling My self with my Husband ,On 26/03/2025 sharp 10:30 AM On The Way By Bike At Near Rtc Bus Stand Circle, Tirupati. Any One Trace The Passport Please Handover Above Address .

AJT - 1114

**PASSPORT LOST**

I, SYED MUTHAHIR ALI , S/o SYED ABDUL WAHEED, R/o ,12-3-269 , Isuka Street , Tirupati -517 501 , Tirupati Dist, A.P., India . I have Lost my Indian Passport bearing No : K 9161604 ,DOI : 21/03/2013, DOE : 20/03/2018 , POI : Hyderabad, While Travelling My Parents,On 26/03/2025 sharp 10:30 AM On The Way By Bike At Near Rtc Bus Stand Circle ,Tirupati. Any One Trace The Passport Please Handover Above Address.

AJT - 1113

**CHANGE OF SURNAME**

I, Subhashini Pattipati (Old Name), W/o P.Uday Kumar R/o D.No:9- 84/38, 1st Floor, Advita Nagar, Sambavi layout Daminedu, Tirupati Rural, 517503, Tirupati District, Andhra Pradesh. I changed my Name to SUBHASHINI KADIYALA Henceforth, I will be known as SUBHASHINI KADIYALA (New Name).

AJT - 1118

**WANTED**

తిరుపతి ప్రముఖ ఆఫీస్ నందు లేడీ కలెక్షన్ ఎగ్జిక్యూటివ్‌గా (తిరుపతి వాళ్ళు మాత్రమే) పని చేయుటకు కావలెను. టూ వీలర్ కలిగి వుండవలెను. డైలీ 5 గంటల డ్యూటీ సంప్ర : 90102 51116.

AJT - 200791

**పాఠకులకు ముఖ్యగమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

## ఘనంగా చౌడేశ్వరి జాతర

నిమ్మనపల్లి, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): జాతర సందర్భంగా మండలంలోని వెంగం వారిపల్లి పంచాయతీ బాలినాయునిపల్లిలో శుక్రవారం చౌడేశ్వరిని ప్రత్యేకంగా అలంకరించి, హోమాలు, పూజలు నిర్వహిం చారు. తొగటవీర క్షత్రియ సంఘం సభ్యులు బోనాలు సమర్పించారు. పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. క్షత్రియ సంఘం అన్న దానం చేసింది. శనివారం ఉట్ల తిరునాళ నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

## వైభవంగా సీతారాముల కల్యాణోత్సవం



కల్యాణోత్సవం నిర్వహిస్తున్న పండితులు

పెద్దమండ్యం, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి) పెద్దమండ్యం మండలం కోటకాడపల్లి గ్రామ పంచాయతీ బండకాడపల్లిలో శుక్రవారం సీతారాములతో పాటు లక్ష్మణ, అంజనేయ విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం సీతారాముల కల్యాణోత్సవం, అన్నదానం నిర్వహించారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కడప సింగిల్‌విండో మాజీ చైర్మన్ కడప సుధాహరరెడ్డి, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## నేడు వాసవీ ఆలయంలో లక్ష పుష్పార్చన

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఆర్యవైశ్య హాస్టల్‌లో శనివారం సాయంత్రం వాసవీమాతకు లక్ష పుష్పార్చన నిర్వహిస్తున్నట్లు మదనపల్లె ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పూనగంటి ఓంప్రకాష్ తెలిపారు. కోటి పుష్పార్చన కార్యక్రమంలో భాగంగా వామనాశ్రమ స్వామీజీ ఆధ్వర్యంలో మదనపల్లె వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శనివారం సాయంత్రం చంద్రమౌళీశ్వర ఆరాధన, రుద్రాభిషేకం, అనంతరం 102 జంటలతో వాసవి అమ్మవారికి లక్ష పుష్పార్చన చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆర్య వైశ్యులను కోరారు.

## కనకాంబరాల అలంకరణలో కోర్టులో గంగమ్మ

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి):స్థానిక కోర్టు ఆవరణలోని గంగమ్మ ఆలయంలో అమ్మవారిని శుక్రవారం కనకాంబరాలతో అలంకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పూజలు చేశారు. ఉదయాన్నే ఆలయ ఆవరణను వేపమండలు, పూలు, విద్యుత్‌దీపాలతో అలంకరించారు. సుప్రభాత సేవతో మేల్కొల్పి ధూపదీప నైవేద్యాలు సమర్పించారు. రాహుకాల సమయంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని చీరా, జాకెట్లు, పసుపు, కుంకుమ, పొంగళ్లు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమాలను ఆలయకమిటీ అధ్యక్షుడు మార్పూరి చిన్నరెడ్డెప్ప, ఉపాధ్యక్షుడు పెరవలి వేణుగోపాల్‌నాయుడు, కార్యదర్శి మార్పూరి ప్రభాకర్ నాయుడు, ట్రెజరర్లు రాటకొండ రంగస్వామినాయుడు, కరుణాకర్ నాయుడు, దేవేంద్ర, మార్పూరి విక్కీ, మార్పూరి మహేష్, శ్రీనివాసులు నాయుడు పర్యవేక్షించారు.

## వైభవంగా చౌడేశ్వరి దేవి ఉత్సవం

తంబళ్లపల్లె, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని పరుసతోపు పంచాయతీ బురుజులో వెలసిన చౌడేశ్వరీ దేవి ఆలయంలో తొగటవీర క్షత్రియులు, గ్రామస్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు కృష్ణమూర్తి అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. మహిళలు దీలు, బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. కర్నాటక, తమిళనాడుతో పాటు ఇతర రాష్ట్రాలలో స్థిరపడ్డ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయం వద్ద పెద్ద ఎత్తున అన్నదానం చేశారు.

## శ్రీరామ నవమి ఉత్సవాలు ప్రారంభం

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): స్థానిక సొసైటీ కాలనీలోని రామాలయంలో శ్రీరామనవమి బ్రహోత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమై ఈ నెల 9 వరకు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం స్వామివారకు పంచామృతాభిషేకం, సాయంత్రం పుణ్యావచనం, ప్రత్యేక అలంకరణలు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పీలేరు: పట్టణంలోనికోదండరామస్వామి ఆలయంలో శనివారం ఉదయం ఉత్సవాలు ప్రారంభమవుతాయని, ఆదివారం ఉదయం 9-10 గంటల మధ్య కల్యాణోత్సవం, సోమవారం మధ్యాహ్నం 1 గంటకు స్వామి, అమ్మ వారి ఊరేగింపు ఉంటుందని కమిటీ అధ్యక్షుడు నంద్యాల మణి తెలిపారు. కళ్యాణ సీతారామ స్వామి ఆలయంలో శనివారం సాయంత్రం 5 గంటలకు స్వామి వారికి జలాభిషేకంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయని, 7.30కి ధ్వజారోహణం, గణపతి హోమం, శ్రీరామ మూలమంత్ర హోమం, ఆదివారం ఉదయం 10 గంటలకు కల్యాణోత్సవం, సాయంత్రం 6 గంటలకు పుష్పపల్లకీ సేవ ఉంటుందని ఆలయ వ్యవస్థాపకుడు కె.రామకృష్ణారెడ్డి తెలిపారు.

# పారిశుధ్య కార్మికులకు ఇన్సూరెన్స్ చెల్లించాలి

- మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా




మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న పారిశుధ్య కార్మికులు

మదనపల్లె, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ఇన్సూరెన్స్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘ నాయకుడు వి.సురేష్‌కుమార్ మాట్లాడు తూ ఇన్సూరెన్స్ చెల్లించడంలో అధికారుల నిర్లక్ష్యంతో కార్మిక కుటుంబాలకు అన్యాయం జరుగుతోందని వాపోయారు. శుక్రవారం మృతిచెందిన కార్మికుడి కుటుంబానికి రూ.10 లక్షల దాకా ఇన్సూరెన్స్ రావాల్సివుండగా, అధికారుల నిర్లక్ష్యంతో రూపాయి కూడా రాకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో నాయకుడు ఎస్.మస్తాన్ మాట్లాడుతూ 2024 జూలై నాటికే ఇన్సూరెన్స్ గడువు పూర్తయిందని, రెన్యువల్ చేయాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదన్నారు. ఫలితంగా మృతిచెందిన పారిశుధ్య కార్మికుడి కుటుంబానికి అన్యాయం జరిగిందని, దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. ఎస్.ముబారక్ మాట్లాడుతూ పారిశుధ్య పనులు చేసే పరికరాలు ఇవ్వాలని 2022 నుంచి అడుగుతున్నా.. ఆందోళన చేస్తున్నా.. నేటికీ ఇవ్వలేదన్నారు. రెండేళ్లుగా నూనె, సోపులు, పాదరక్షలు ఇవ్వలేదని ఆరోపించారు. విధుల నిర్వహణ అనంతరం కార్యాలయం ప్రధానగేటు ముందు కార్మికులంతా గంటకు పైగా బైఠాయించారు. చివరకు మున్సిపల్ చైర్‌పర్సన్ వి.మనూజ, వైస్‌చైర్మన్ జింకా వెంకటాచలపతి, మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీల, మేనేజర్ పి.ఆర్.మనోహర్, శానిటరీ సూపర్‌వైజర్ వెంకటసుబ్బయ్య యూనియన్ నేతలతో చర్చించారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. దీంతో కార్మికులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు తిరుమలప్ప, దేవేంద్ర, వాసు, పృథ్వీరాజ్, వంశీ, శ్రీనివాసులు, నాగరాజు, నరసింహులు, భాగ్యలక్ష్మి, ఉమారాణి, శంకర్ ప్రసాద్, ఓబులేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడులు



రైతులకు స్ప్రేయర్లను పంపిణీ చేస్తున్న డీఏవో చంద్రానాయక్

పీలేరు రూరల్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): ఆధునిక వ్యవసాయ పద్ధతులతో రైతులు అధిక దిగుబడులను సాధించవచ్చునని జిల్లా వ్యవసాయాధికారి చంద్రానాయక్ తెలిపారు. శుక్రవారం పీలేరు ఎంపీడీవో కార్యాలయంలో కలకడ, కేవీపల్లె, పీలేరు రైతు సేవా కేంద్ర సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు 50శాతం సబ్సిడీతో పవర్ స్ప్రేయర్లు పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 19 విడతలుగా రైతులకు రూ.6 వేలు చొప్పున ప్రభుత్వ సాయం అందించామన్నారు. రైతు విశిష్ట సంఖ్య ప్రాముఖ్యతను వివరించారు. పీఎం కిసాన్ పథకంలో రిజిస్టర్ చేయించుకోవాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా ఎరువుల కొరత లేదని తెలిపారు. జిల్లాకు రూ.2.85 కోట్లు నిధులు వచ్చాయని వీటిని మండలాల వారీగా పంపిణీ చేశామన్నారు. అధిక దిగుబడులు సాధనకు ఆధునిక పద్ధతులను పాటించాలని కోరారు. పీఎం కిసాన్ రిజిస్టర్ చేయించుకోకపోతే ఏ ప్రభుత్వ పథకం వర్తించదన్నారు. సమావేశంలో ఏడీఏ వైవీప రమణరావు, ఏవోలు కరుణాకర్‌రెడ్డి, శ్రావణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా సీఎం చంద్రబాబు



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): సీఎంఆర్‌ఎఫ్ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నిరుపేదలను ఆదుకుంటున్నారని ఎమ్మెల్యేషాజహాన్ బాషా తెలిపారు. శుక్రవారం మద నపల్లె మండలం తట్టివారిపల్లె పంచా యతీలో నలుగురికి రూ.7.40 లక్షల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను బాధితుల ఇళ్లకు వెళ్లి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటి వరకు రూ.2.50 కోట్ల సీఎంఆర్‌ఎఫ్ నిధులు పేదలకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్.షంషీర్, నాదెళ్ల శివన్న, సహదేవ, పంచాయతీ కార్యదర్శి విజయ్ పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి



జగ్జీవన్‌రాంకు నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పీలేరు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని ఒక రోజు ముందుగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం నటరాజన్ మాట్లాడుతూ పేద దళిత కుటుంబంలో జన్మిం చినా అకుంఠిత దీక్ష, పట్టుదలతో కేంద్ర మంత్రిగా, దేశ ఉపప్రధానిగా ఎదిగిన వైనాన్ని విద్యార్థులకు వివరించారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు శిరీష, లీలావతి, రమణారెడ్డి, మురళీ, బాలాజీ, మునిరామయ్య, సురేశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి ఆవరణలో క్యాంటీన్ ప్రారంభం

పీలేరు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): స్థానిక వంద పడకల ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.చంద్రశేఖర్, రాజంపేట పార్లమెంటు టీడీపీ అధికార ప్రతినిధి కోటపల్లె బాబు రెడ్డి క్యాంటీన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకుల సౌకర్యార్థం క్యాంటీన్‌ను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పురం రామ్మూర్తి, టీడీపీ నేతలు లడ్డూ జాఫర్, కోటపల్లె శ్రీనాథరెడ్డి, పోలిశెట్టి సురేంద్ర, పసుపులేటి లక్ష్మీకర, నల్లారి రియాజ్, బుజ్జు, నౌలాక్, ఇస్మాయిల్, చాన్ బాషా, బాలాజీ, చంద్రలేఖ, తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగమల్‌రెడ్డి

తంబళ్లపల్లె, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): తంబళ్లపల్లె జూనియర్ సివిల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నాగమల్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం స్థానిక సివిల్ కోర్టులో సీనియర్ న్యాయవాదులు హసన్‌వలి, సిద్ధలింగారెడ్డి ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగమల్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా వెంకట్రమణ, ప్రధాన కార్యదర్శిగా గఫార్ సాహెబ్, జాయింట్ సెక్రటరీగా శ్రీనివాసులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## ఇంటర్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

రామసముద్రం, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏప్రిల్ 7వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమవుతాయని కళాశాల ప్రిన్సిపాల్ చిట్టిబాబు తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, ఎంబైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసిన విద్యార్థులు హాల్ టికెట్‌తో కళాశాలలో ప్రవేశం పొందవచ్చునని, పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాగ్స్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచితంగా అందిస్తోందని, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన సదుపాయం ఉందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనితెలిపారు.

## అఖిల భారత మహాసభలకు సీపీఎం శ్రేణులు

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): తమిళనాడు రాష్ట్రంలోని మధురైలో నిర్వహిస్తున్న అఖిల భారత 24వ మహాసభలకు మదనపల్లె నుంచి సీపీఎం నాయకులు శుక్రవారం బయలుదేరారు. ఏప్రిల్ ఆరో తేదీన లక్షలాది మందితో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొనడానికి అన్నమయ్య జిల్లా నుంచి సీపీఎం శ్రేణులు బయలుదేరాయని సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాద శక్తుల నుంచి దేశాన్ని కాపాడుకోవడంతోపాటు కార్పొరేట్ అనుకూల సరళీకరణ విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాల్సిన అవసరంపై ఈ మహాసభ దిశా నిర్దేశం చేస్తుంద న్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మణి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): తన పుట్టిన రోజు సందర్భంగా టీడీపీ యువ నాయకుడు రాజేష్ మదనపల్లె జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో శుక్రవారం రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా చేస్తున్న సేవా కార్యక్రమాల స్ఫూర్తితో తానుకూడా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడంతోపాటు, రక్తదానం చేశామన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): పట్టణ శివారులోని బైపాస్ రోడ్డులో బెస్తపల్లి వద్ద గురువారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని 50 నుంచి 55 లోపు వయసు గల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు తాలూకా సీఐ కళా వెంకటరమణ తెలిపారు. పోలీసులు సంఘటన స్థలం చేరుకుని మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతదేహంపై ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అన్న అక్షరాలున్న నీలం రంగు టీషర్టుతోపాటు, అదే రంగు ప్యాంటు ఉందని, ఎడమ భుజంపై రత్నమ్మ అనే పేరుతో పచ్చబొట్టు ఉందని తెలిపారు. ఎవరైనా గుర్తుపడితే 9440796742ను సంప్రదించాలన్నారు.

## 26 మంది ద్విచక్ర వాహనదారులపై కేసు నమోదు



ర్యాష్ డ్రైవర్లతో పోలీసులు

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): అతివేగం, నిర్లక్ష్యంగా ద్విచక్ర వాహనాలను నడుపుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిన 26 మందిపై కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ కొండయ్య నాయుడు తెలిపారు. శుక్రవారం పట్టణంలో పలు చోట్ల సీఐలు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహనాలను వేగంగా నడపడంతోపాటు సైలెన్సర్ లేకుండా పెద్ద శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న మైనర్ బాలురను గుర్తించి, వారి ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్లు డీఎస్పీ తెలిపారు. వారితోపాటు, తల్లిదండ్రులపై కూడా కేసులు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.


## కృత్రిమ మేధపై అవగాహన పెంచుకోవాలి

పీలేరు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): చిన్నతనం నుంచే కృత్రిమ మేధస్సుపై అవగాహన పెంచుకోవాలని పీలేరు ఎంఈవో లోకేశ్వర రెడ్డి తెలిపారు. పీలేరులోని వీఎస్ఎన్ సిద్ధార్థ స్మార్ట్ కిడ్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన రోబోటిక్ ఎగ్జిబిషన్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భవిష్యత్తు అంతా కృత్రిమ మేధస్సు, రోబోటిక్స్‌దే ఉంటుందని, వాటిపై ఇప్పటి నుంచే విద్యార్థులకు అవగాహన పెంచాలన్నారు. గూగుల్ అసిస్టెంట్, అమెజాన్ అలెక్సా, వైద్య రంగంలో రోగ నిర్ధారణ, స్వయంగా నడిచే కార్లు కృత్రిమ మేధకు తాజా ఉదాహరణలన్నారు.

## సిమెంట్ గోడౌన్‌లో స్టాకు పరిశీలన

పెద్దతిప్పసముద్రం ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి ) : స్థానిక సచివాలయ ప్రాంగణంలో ఉన్న హౌసింగ్ శాఖ సిమెంట్ గోడౌన్ ను శుక్రవారం పీలేరు హౌసింగ్ డీఈ రమణయ్య, ఏఈ శ్రీనివాసులుతో కలిసి తనిఖీ చేశారు. సిమెంటుతో పాటు ఇతర సామాగ్రి నిల్వలను పరిశీలించారు. స్టాకు వివరాలపై ఆరా తీశారు. రికార్డులను తనిఖీ చేశారు.

# రైతు కుటుంబానికి న్యాయం చేయాలని మాజీ సైనికుల ధర్నా




జాతీయ రహదారిపై ధర్నా చేస్తున్న మాజీ సైనికోద్యోగులు

వాల్మీకిపురం, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): భూ సమస్యల కారణంగా ఆత్మహత్య చేసుకున్న రైతు వెంకటాద్రి కుటుంబా నికి న్యాయం చేయాలంటూ వాల్మీకిపురంలోని గాంధీ బస్టాండ్ సర్కిల్‌లో మదనపల్లె డివిజన్ మాజీ సైనికుల సంఘం నాయకులు కంచెర్ల శ్రీనివా సులునాయుడు, రవి ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబానికి న్యాయం చే యని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. బాధిత కుటుంబానికి తక్షణమే న్యాయపరిష్కారం జరగాలని ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కేసును నీరు గార్చడంలో భాగంగా ఏ1గా పెట్టాల్సిన తహసీల్దార్ పేరును ఏ4గా చేర్చడాన్ని ప్రశ్నించారు. ఈ ధర్నాతో జాతీయ రహదారిపై అరగంట పాటు ట్రాఫిక్ స్తంభించింది. ఎస్ఐలు చంద్రశేఖర్, శ్రీహరి సంఘటనా స్థలానికి చేరుకుని అనుమతులు లేకుండా జాతీయ రహదారిపై ఆందోళనలు చేపట్టరాదని సూ చించడంతో వాగ్వివాదం చోటు చేసుకుంది. చివరకు మాజీ సైనికులు ఆందోళన విరమించి, మరోమారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**ఆరుగురిపై కేసు నమోదు**

రైతు వెంకటాద్రి ఆత్మహత్యకు సంబంధించి వెంకట్రమణారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మదన్‌రెడ్డి, తహసీల్దార్ పామిలేటి, నారాయణరెడ్డి, పీలేరు ఏపీటీయూఎస్ హోమ్‌లోన్ బ్యాంక్ మేనేజర్ మణికంఠలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ చంద్రశేఖర్ తెలియజేశారు.

# సాధారణ ప్రసవం.. తల్లీ బిడ్డకు శ్రేయస్కరం



తంబళ్లపల్లె: సహజ ప్రసవంపై గర్భిణులకు అవగాహన కల్పిస్తున్న వైద్యులు

కలికిరి/ తంబళ్లపల్లె, ఏప్రిల్ 4 (ఆంధ్రజ్యోతి): సహజ ప్రసవంతోనే చిన్నారులకు బలమైన రోగ నిరోధక శక్తి లభిస్తుందని కలికిరి ప్రభుత్వ వైద్యశాల ప్రధాన వైద్యాధికారి డాక్టర్ పవన్‌కుమార్ తంబళ్లపల్లె ప్రభుత్వాసుపత్రి వైద్యాధికారి, గైనకాలజిస్ట్ తేజస్విని తెలిపారు. శుక్రవారం ఆయా ఆసుపత్రుల్లో గర్భిణులకు వారుసహజ ప్రసవంతో ప్రయోజనాలను వివరించారు. సహజ ప్రసవంతో తల్లి ఒక రోజులోనే సంపూర్ణ ఆరోగ్యవంతురాలుగా ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్ళొచ్చన్నారు. సిజేరియన్‌లాంటి కృత్రిమ ప్రసవాలతో కనీసం వారం రోజులపాటు ఆసుపత్రిలో చికిత్స పొందాల్సి ఉంటుందని, ఆ తరువాత కూడా దీర్ఘకాలం పూర్తి విశ్రాంతి అవసరమవుతుందన్నారు. అనంతరం, తల్లి బిడ్డలపై కొన్ని దుష్ప్రభావాలు కూడా ఉంటాయని హెచ్చరించారు. గర్భం దాల్చినప్పటి నుంచి క్రమం తప్పకుండా ప్రభుత్వ ఆసుపత్రిలోని గైనకాలజిస్ట్ వద్ద పరీక్షలు చేయించుకుంటే ఆరోగ్యవంతమైన శిశువు పుట్టడానికి సురక్షితమైన ప్రసవానికి ఆస్కారముంటుందని పవన్‌కుమార్ వివరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలోని గైనకాలజిస్ట్ సేవలను వినియోగించుకోవాలని ఆసుపత్రి స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ ఆశాలత సూచించారు. గత నెలలో ప్రభుత్వ ఆసుపత్రిలోనే పూర్తిగా సహజ ప్రసవాలు చేశామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో గర్భిణులు, వైద్యులు, నర్సులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## వివాదాస్పద భూమి పరిశీలన



రికార్డులు పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్

రామసముద్రం, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని కేసీపల్లెకు చెందిన వివాదాస్పద భూమిని మదనపల్లె సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్ శుక్రవారం పరిశీలించారు. వివాదాస్పద భూమిని సంబంధించి సర్వే నెంబరు 206/3లో 1.16సెంట్లు, సర్వే నెంబరు 207/2కు సంబం ధించిన రామమూర్తి, దొడ్డమ్మ మధ్య వివాదం నెలకొంది. ఇందుకు సంబంధించిన జేసీ కోర్టులో కేసు నడుస్తోంది. ఈ సందర్భంగా అరికెల పంచాయతీ గోసువారిపల్లెలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని, ఇందుకు సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామ స్తులు సబ్‌కలెక్టర్‌ను కోరారు. మానేవారిపల్లెలో చేతిపంపునకు మరమ్మతులు చేయించాలని గ్రామస్తులు కోరగా, చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నిర్మలాదేవి, ఈవోఆర్డీ గఫూర్, రెవెన్యూ సిబ్బంది, గ్రామ సచివాలయ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే చర్యలు



దుకాణాల్లో తనిఖీ చేస్తున్న డీఎస్పీ కొండయ్యనాయుడు

కురబలకోట, ఏప్రిల్ 4(ఆంధ్ర జ్యోతి): విద్యాసంస్థల పరిసర ప్రాంతాల్లో పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే చర్యలు తీసుకొంటామని మదనపల్లె డీఎస్పీ కొండయ్య నాయుడు హెచ్చరించారు. శుక్రవారం మండలంలోని అంగళ్లు వద్ద విద్యాసంస్థల సమీపం లోని దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల సమీపంలోని దుకాణాల్లో గుట్కా, సిగరెట్ తదితరాలను విక్రయించడంతో విద్యార్థులు వాటికి బానిసలై తమ భవిష్యత్‌ను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. కొంతమంది దుకాణదారులు స్మోకింగ్ జోన్‌ను ఏర్పాటు చేసి వీటిని ప్రోత్సహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై తమకు ఫిర్యాదు చేయవచ్చునన్నారు. పలు దుకాణాలలో తనిఖీలు చేసి సిగరెట్, గుట్కాలను స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. దుకాణదారులు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్ఐ దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో తప్పొప్పులు సరిచూసుకోండి

నిమ్మనపల్లి, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): మండలంలోని 24 బూత్‌లో ఓటర్లుగా నమోదు అయిన వారు ఓటరు జాబితాలో తప్పొప్పులను సరి చూసుకోవాలని తహసీల్దార్ అమరనాథ్ సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ ఆఫీసర్లతో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎన్నికలను దృష్టిలో పె ట్టుకొని బూత్ లెవల్ అధికారులు తప్పనిసరిగా వారికి కేటాయించిన ఓటరు జాబితాను ప్రజల ముందు పరిశీలించి మార్పులు, చేర్పులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు, జతీఆర్వోలు, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

## పాలిసెట్ పరీక్షకు ఉచిత శిక్షణ

మదనపల్లె టౌన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ నిర్వహించనున్న పాలిసెట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు జీఎంఆర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.ఓబులేసు తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 30న పాలిసెట్ పరీక్ష నిర్వహించనున్నారని, ఈ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత శిక్షణతో పాటు, స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేస్తామన్నారు. ప్రతి రోజూ స్థానిక నిమ్మనపల్లె రోడ్డులోని జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు శిక్షణ తరగతులు ఉంటాయన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనుకునే విద్యార్థులు 95426 90906 నెంబర్‌కు ఫోన్ చేసి సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు.

## వక్ఫ్ సవరణ బిల్లును నిరసించండి

మదనపల్లె అర్బన్, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): లౌకిక విలువలను, మైనార్టీల హక్కులను హరిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం వక్ఫ్ చట్ట సవరణను నిరసిద్దాం.. రాజ్యాంగ హక్కులను కాపాడుకుందాం అంటూ సీపీఎం ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తన హిందుత్వ ఎజెండా అమలులో భాగంగా ముస్లింలపై దాడులు చేస్తోందని ఆరోపించారు. ఈ బిల్లును లౌకిక పార్టీలుగా చెప్పుకొంటున్న టీడీపీ, జనసేనతో సహా మరికొన్ని పార్టీలు పార్లమెంటులో బలపర్చాయని ఆరోపించారు సుప్రీంకోర్టుకు, భారత రాజ్యాంగంలోని 25, 29, 30 నిబంధనలకు వ్యతిరేకంగా ఈ చట్టం చేసినట్లు గుర్తు చేశారు. భారత ప్రజల ను మతపరంగా విభజన చేసే కుట్రలో భాగంగా చేసిన ఈ చట్టాన్ని వ్యతిరేకించాలని, ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు.

## కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాటాలకు సిద్ధం

ములకలచెరువు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై జరిగే పోరాటాలలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పీఎల్ నరసింహులు, మండల ప్రధాన కార్యదర్శి అంజనప్ప పిలుపు నిచ్చారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు ఆవరణలో శుక్రవారం కేంద్ర కమిటీ పిలుపు మేరకు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలను తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు రామానాయుడు, నాయకులు నిజాముద్దీన్, సుబ్బన్న, చౌడప్ప, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

## నేడు పూర్వ విద్యార్థుల సమావేశం

ములకలచెరువు, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): స్థానిక జడ్పీ హైస్కూల్‌లో శనివారం పూర్వవిద్యార్థుల సమావేశం నిర్వహిస్తున్నట్లు హెచ్ఎం కృష్ణారెడ్డి తెలిపారు. పాఠశాల ఏర్పాటు చేసి 50 వసంతాలు పూర్తి కావడంతో గోల్డెన్ జూబ్లీ వేడుకలు నిర్వహణపై పూర్వ విద్యార్థుల అభిప్రాయాలు తెలుసుకునేందుకు సమావేశం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కావున సమావేశానికి పాఠశాలలో జరిగిన పూర్వ విద్యార్థులందరూ తప్పక హాజరుకావాలని కోరారు.

## బీజేపీ బలోపేతానికి కలిసి పనిచేద్దాం...

వాల్మీకిపురం, ఏప్రిల్ 4(ఆంధ్ర జ్యోతి): భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కలసికట్టుగా పనిచేద్దామని వాల్మీకిపురం మండల మాజీ జనరల్ సెక్రటరీ విష్ణుచైతన్య పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కార్యకర్తలతో మాట్లాడుతూ ఈనెల 6న నిర్వహించనున్న పార్టీ ఆవిర్భావ వేడుకలకు కార్యకర్తలంతా తప్పక హాజరు కావాలన్నారు.పులి నరేంద్రకుమార్‌రెడ్డి, జాకీర్‌హుస్సేన్‌ల ఆధ్వర్యంలో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు.

## 7 నుంచి జూనియర్ కళాశాలలో అడ్మిషన్లు

వాల్మీకిపురం, ఏప్రిల్ 4(ఆంధ్రజ్యోతి): వాల్మీకిపురం పట్టణంలోని పీవీసీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 7వ తేదీ నుంచి ఇంటర్మీడియట్ అడ్మిషన్లు ప్రారంభం కానున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఉమా అమరేశ్వరి తెలిపారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, హెచ్ఈసీ, సీఈసీ, ఎంఎల్‌టీ, ఎంయూఏటీ, సిరికల్చర్ గ్రూపులు ఉన్నాయన్నారు. ఈ కోర్సులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన, కార్పొరేట్‌కు దీటుగా మౌలిక వసతులు, సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.